జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 279 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కార్యకర్తల్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- ఈ-3తో వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- ఇందుకోసం కొత్తగా ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' విధానం తెస్తాం
- జీవనోపాధికి కాదు.. ప్రజాసేవకే రాజకీయాలు
- పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సీఎం చంద్రబాబు



**అమరావతి**


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల రాయితీలు ఇప్పించి.. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ-3 (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే కొత్త విధానాన్ని తీసుకొస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. నీతి, నిజాయతీలతోనే విలువలతో కూడిన రాజకీయాలు చేయగలమని చెప్పారు. రాజకీయాల్ని జీవనోపాధిగా ఎంచుకోకూడదని... ప్రజలకు సేవ చేయడానికే ఇందులోకి రావాలని స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జుల శిక్షణలో భాగంగా.. శనివారం నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు తదితర అంశాలపై వారి - మిగతా 3లో



## మూసీ పునరుద్ధరణ చేయండి

- కానీ పేదల ఇళ్లు కూల్చొద్దు:కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ చేస్తే ఒప్పు.. బీజేపీ చేస్తే తప్పా..?
- దిశా సమావేశంలో కిషన్ రెడ్డి ధ్వజం

2



## ముల్లన్ పూర్‌లో పంజాబ్ పంజా

- సన్‌రైజర్స్‌పై ఘనవిజయం
- 220 పరుగుల భారీ లక్ష్యం ఈజీగా ఛేజ్
- దంచికొట్టిన అభిషేక్ శర్మ వృథా

2



2

## మా సమస్యలు పరిష్కరించండి

- చెవిలో పువ్వులతో విద్యుత్ ఆర్టిజన్ల వినూత్న నిరసన
- సర్కారు తీరుపై కార్మికుల ఆగ్రహం

## జీహెచ్‌ఎంసీలో భారీ అవినీతి



- రూ.1,148 కోట్ల పనులు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు
- కమీషన్ల కోసమే ఫ్యూచర్ సిటీ, కాళేశ్వరం రిపేర్లు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ధ్వజం

**హైదరాబాద్**

జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అంటూ హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న రూ.35 వేల కోట్ల విలువైన ప్లాట్లను అమ్మేశారని, ఆ డబ్బులు హైదరాబాద్ నగర అభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగపడలేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జాగృతి - మిగతా 2లో

## హర్మూజ్ జలసంధిని దాటిన జగ్ విక్రమ్

కాల్పుల విరమణ తర్వాత భారత్‌కు తొలి గ్యాస్ ట్యాంకర్

2



## ఆరు గ్యారంటీల పేరిట అడ్డగోలు మోసం

- అభివృద్ధి శూన్యం.. ఢిల్లీ పర్యటనలే ముఖ్యం
- కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ నిప్పులు

**ఇబ్రహీంపట్నం**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు మంచి పాలన అందించాల్సిన ఆవశ్యకత ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటిని అమలు - మిగతా 2లో



## ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం



- ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్
- మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్

**ములుగు**

ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు - మిగతా 2లో




## బిల్లు కట్టకపోతే కనెక్షన్ కట్

- సైబర్ నేరగాళ్ల సరికొత్త ఎత్తుగడపై జాగ్రత్త
- నగరవాసులను అప్రమత్తం చేసిన సీపీ సజ్జనార్

2

## పార్లమెంట్ వేదికగా అగ్రనేతల అరుదైన కలయిక



- మోడీ- రాహుల్ స్నేహపూర్వక భేటీ
- పూలే జయంతి వేళ.. రాజకీయ ప్రత్యర్థుల స్నేహహస్తం

**న్యూ ఢిల్లీ**

రాజకీయాల్లో బద్ధశత్రువులుగా కనిపించే ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత - మిగతా 2లో

# బిల్లు కట్టకపోతే కనెక్షన్ కట్

హైదరాబాద్



సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను దోచుకోవడానికి సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 'వాటర్ బిల్లు బకాయి' పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ నగరవాసులను అప్రమత్తం చేశారు. ప్రజల భయాన్ని ఆసరాగా చేసుకుని, నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ సైబర్ దొంగలు అకౌంట్లు ఖాళీ చేస్తున్నారని ఆయన వెల్లడించారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ నేరగాళ్లు కూడా కొత్త రూపాల్లో దాడి చేస్తున్నారని, ఇలాంటి తరుణంలో అప్రమత్తత ఒక్కటే మార్గమని సీపీ స్పష్టం చేశారు. ఈ మోసంలో నేరగాళ్లు ముందుగా ఫోన్ కాల్ లేదా మెసేజ్ చేసి, చాలా కాలంగా నీటి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని నమ్మిస్తారు. వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తామని ఒత్తిడి పెంచుతారు. ఆపై బకాయిలు చెల్లించడానికి లేదా వివరాలు అప్‌డేట్ చేయడానికి 'ఎవీఔూదీ ఔాుజు= దీ×ూా ఖుణాూజు.ఖజూ' వంటి అనుమానాస్పద లింకులను పంపిస్తారు. ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయగానే, బాధితుల ఫోన్ మొత్తం నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్తుంది. దీనివల్ల ఫోన్‌లోని మెసేజ్‌లు, ఓటీపీలు (గ్రూం), వ్యక్తిగత సమాచారం వారికి సులువుగా చేరిపోతాయని సీపీ వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఏపీకే ఫైళ్లను పొరపాటున కూడా ఇన్‌స్టాల్ చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. నీటి బిల్లులు చెల్లించాలనుకుంటే కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే లావాదేవీలు నిర్వహించాలి. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఉచ్చులో చిక్కుకొని డబ్బులు కోల్పోతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలి లేదా షఎఎవతీషతీఱఎవ.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. తక్షణమే స్పందించడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేసే అవకాశం ఉంటుందని సీపీ సజ్జనార్ సూచించారు.

## ఆరు గ్యారంటీల పేరిట అడ్డగోలు మోసం

-మొదటిపేజీ తరువాయి

చేయడంలో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ డబ్బులు ఇవ్వలేదు. మహిళలకు నెలకు రూ.2,500, స్కూటీలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని ఇప్పుడు వారిని మోసం చేశారు. చివరకు వృద్ధులకు రెండు నెలల పింఛను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు అని ఆయన విమర్శించారు. యువతను ఊరించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్, గత రెండున్నరేళ్లలో (28 నెలలు) కనీసం 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఎక్కడకు పోయిందని ఆయన ప్రశ్నించారు. గడిచిన కాలంలో తెలంగాణలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిమాటికీ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారో ప్రజలందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర పరిపాలనను గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్మూజ్ జలసంధిని దాటిన జగ్ విక్రమ్

న్యూ ఢిల్లీ

గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ఇంధన అవసరాలకు సంబంధించి ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన జగ్ విక్రమ్ నౌక అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. అమెరికా– ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత హర్మూజ్ జలసంధిని దాటిన మొట్టమొదటి నౌకగా 'జగ్ విక్రమ్' రికార్డు సృష్టించింది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక జలసంధిని దాటిన ఈ నౌక, శనివారం మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించింది. ముంబయికి చెందిన గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ'కి చెందిన ఈ గ్యాస్ ట్యాంకర్, సుమారు 20,000 టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తోంది. షిప్పింగ్ డేటా నివేదికల ప్రకారం జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారం రోజులకు పైగా గల్ఫ్ జలాల్లోనే వేచి చూడాల్సి వచ్చింది. భద్రతా కారణాలు మరియు అంతర్జాతీయ ఉద్రిక్తతల దృష్ట్యా ఈ ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ నౌక సురక్షిత ప్రాంతంలోకి రావడంతో మరికొద్ది రోజుల్లోనే భారత తీరానికి చేరుకోనుంది.

## ముల్లన్ పూర్‌లో పంజాబ్ పంజా

హైదరాబాద్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా ముల్లన్ పూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) అద్భుత విజయం సాధించింది. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యాన్ని పీబీకేఎస్ మరో 7 బంతులు ఉండగానే 4 వికెట్స్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (69 నాటౌట్), ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (57) సునామీ ఇన్నింగ్స్‌లు ఆడడంతో పంజాబ్ సునాయాస విజయంను ఆడుకుంది. సన్‌రైజర్స్ బౌలర్లలో శివాంగ్ కుమార్ మూడు వికెట్స్ పడగొట్టాడు. భారీ ఛేదనలో పంజాబ్ జట్టుకు అద్భుత ఆరంభం దక్కింది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్యలు దంచి కొట్టారు. ఏ బౌలర్ వేసినా బౌండరీలు, సిక్సులు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. దాంతో 6 ఓవర్లకు స్కోర్ 93 రన్స్ చేసింది. 16 బంతుల్లో ప్రియాంశ్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శివాంగ్ కుమార్ బౌలింగ్‌లో (6.2) ప్రియాంశ్ అవుట్ అయ్యాడు. 24 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ప్రభ్‌సిమ్రన్‌ను శివాంగ్ పెవిలియన్ చేర్చాడు. కూపర్ (11) నిరాశపర్చినా.. శ్రేయాస్ అయ్యర్ రెచ్చిపోయాడు. 24 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న శ్రేయస్.. శశాంక్ సింగ్ (16) అండతో జట్టుకు విజయాన్ని అందించాడు. లక్ష్యాన్ని పంజాబ్ 18.5 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 74 రన్స్ చేశాడు. ట్రావిస్ హెడ్ 23 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 38 పరుగులు చేశాడు. ఓపెనర్ల ధాటికి ఎస్ఆర్‌హెచ్ 8 ఓవర్లకే 120 పరుగులు చేసింది. ఒకే ఓవర్‌లో అభిషేక్, హెడ్ పెవిలియన్ చేరడంతో సన్‌రైజర్స్ స్కోర్ వేగం తగ్గింది. ఇషాన్ కిషన్ (27), హెన్రిచ్ క్లాసెన్ (39), అనికేత్ వర్మ (18) రన్స్ చేశారు. ఇన్నింగ్స్ చివరలో పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. దీంతో 250కి పైగా వెళ్లాల్సిన స్కోరు 220కే పరిమితమైంది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, శశాంక్ సింగ్ 2 వికెట్లు తీయగా.. బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.

# మా సమస్యలు పరిష్కరించండి

జహీరాబాద్



తమ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖలో పనిచేస్తున్నఆర్టిజన్ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం జహీరాబాద్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆర్టిజన్ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టిజన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ సంస్థలో ఆర్టిజన్‌లుగా పనిచేస్తున్నవారి విద్యార్హతలను బట్టి వారికి కన్వెర్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారికి ప్రత్యేక పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కన్వెర్షన్ ఇవ్వాలని , ఏపీఎస్ఈవీ రూల్స్ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్‌లుగా విభజించారని, దీని వల్ల ఆర్టిజన్‌లు చాలా వరకు నష్టపోతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం మాకు చెవిలో పువ్వు పెట్టిందని.. అందుకు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలుపుతున్నామన్నారు.

# ప్రతీకార పాలన.. ప్రజా ధనం దుర్వినియోగం

**రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు**
**కాంగ్రెస్ మంత్రుల కుంభకోణాలపై సిట్ వేయగలరా..?**
**రేవంత్ రెడ్డికి ఆర్ఎస్పి సవాల్**

ఆసిఫాబాద్




తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరుస్తూ,ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపడానికి పేరు మోసిన లాయర్లకు ఖర్చు చేస్తున్నారని, ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశాన్ని రేవంత్ రెడ్డి సద్వినియోగం చేసుకోవడంతో విఫలమవుతున్నాడని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా కోస్ని గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యుత్ శాఖలో కుంభకోణం జరిగిందని జస్టిస్ నరసింహారెడ్డి కమీషన్ వేశారు, కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ పిసి ఘోష్ కమీషన్ వేశారు, టెలిగ్రాఫ్ చట్టం సెక్షన్ 5 ప్రకారం ప్రభుత్వం టెలిఫోన్ ట్యాపింగ్ చేస్తే,అది అక్రమమని మరో సిట్ వేశారు, ఫార్ములా ఈ రేస్ లో అవినీతి జరిగిందని ఇంకో సిట్ వేశారు,ఇటీవల డ్రగ్స్ కేసులో మరొక సిట్ వేశారు. ఇలా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి సిట్ లు వేస్తూ,ప్రజల సొమ్మును పేరు మోసిన లాయర్లకు ఫీజులుగా చెల్లిస్తూ ప్రతీకార పాలన చేస్తున్నారు. గత రెండున్నరేళ్లుగా రేవంత్ సిట్ లతోనే పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి బ్రదర్స్ చేస్తున్న భూ కబ్జాలు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వసూలు చేస్తున్న 20 శాతం కమీషన్ల గురించి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న భూ కబ్జా గురించి, తుమ్మల నాగేశ్వరరావు చేస్న వెలుగుమట్ల భూ ఆక్రమణ, నైని కోల్ మైన్ కుంభకోణంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మరియు 2 వేల కోట్ల గురుకుల కంట్రాక్టు టెండర్ల కుంభకోణం గురించి సిట్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అలవికాని హామీలు, అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడని, వచ్చిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కేసిఆర్ వలే మంచి పనులు చేసి ప్రజలకు చేరువ కావాలని సూచించారు. కానీ రేవంత్ రెడ్డి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తప్పకుండా రాబోయే రోజుల్లోగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాంతం చదువు కొరకే పోరాటం చేశారని, చదువుతోనే పేదలకు డబ్బు,జ్ఞానం సంపాదించగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పుల్లభాయి, కాగజ్ నగర్ పట్టణ నాయకులు మిన్హాజ్, తన్నీరు పోచం, నక్క మనోహర్, హన్మంత్, కాగజ్ నగర్ మండల అధ్యక్షులు పర్వతి అంజన్న, భట్ పల్లి సర్పంచ్ రాజేందర్, యూత్ నాయకులు కాశిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ భారీ అవినీతి

-మొదటిపేజీ తరువాయి

ఆఫీసులో కవిత మీడియాతో మాట్లాడారు. గ్రామాల్లో ఏదైనా పని చేయాలంటే?రూ.5 లక్షలు దాటిన వర్క్?కు టెండర్?ను పిలుస్తారని, కానీ, హెచ్?ఎండీఏ పరిధిలో మాత్రం నామినేషన్ ?రూపంలో కట్టబెట్టేస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచే ఈ పద్ధతి కొనసాగుతున్నదని తెలిపారు. 2017 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా రూ.480 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్? ప్రభుత్వం రూ.1,148 కోట్ల విలువైన పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్లకు అప్పగించిందని ఆరోపించారు. నామినేషన్ల పద్ధతిలో కాంట్రాక్ట్ లు ఇవ్వవద్దని 2023లోనే వేసిన కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఓఆర్?ఆర్? మెయింటెనెన్స్?ఖర్చు మొత్తం ప్రభుత్వమే పెడుతున్నదని ఆరోపించారు. అవినీతిని ఇంకా పెంచుకోవటానికి ఫ్యూచర్ సిటీని ముందుకు పెడుతున్నారని ఆరోపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుకు రిపేర్లంటున్నారని కవిత విమర్శించారు. కాళేశ్వరం ఫెయిల్ అయ్యిందని చెప్పేందుకు ఎనిమిదిన్నర లక్షల ఎకరాలను ఎండబెట్టిన కర్కోటక ప్రభుత్వమని మండిపడ్డారు. ఎంపీ అర్వింద్ కు తెలివిలేదని, ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదన్నారు. తన లాంటి వాళ్లను ఎవరో మద్దతిస్తే బతుకుతానని అర్వింద్? చెప్పడం పురుషాహంకారానికి నిదర్శనమన్నారు. మరోసారి అలా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జాగృతి పార్టీ ఏర్పాటు కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు 21 కమిటీలు వేశామన్నారు. ప్రతి కమిటీలో 30 మంది సభ్యులు, 500 మంది వలంటీర్లు ఉంటారని తెలిపారు.

## మూసీ పునరుద్ధరణ చేయండి

హైదరాబాద్

పేదల ఇండ్లు కూల్చకుండా మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ –మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన దిశా సమావేశం అనంతరం మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను భయాందోళనకు గురిచేయొద్దన్నారు. మూసీ పునరుద్ధరణకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. గతంలో నియోజకవర్గాల పునర్విభజన కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగలేదా.. కాంగ్రెస్ హయాంలో సర్ ప్రక్రియ చేయలేదా.. ఇప్పుడెందుకు కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజన మీద కాంగ్రెస్ నాయకులు సలహాలు, సూచనలు కమిటీకి ఇవ్వాలని, అభ్యంతరాలు ఉంటే చెప్పాలని కోరారు. కానీ కాంగ్రెస్ చేస్తే ఒప్పు, బీజేపీ చేస్తే తప్పు అనేలా ప్రవర్తించవద్దన్నారు. జీఎస్టీ తెస్తే తప్పుడు ప్రచారం చేశారని, కొవిడ్ వ్యాక్సిన్ తీసుకువస్తే మోదీ వ్యాక్సిన్ అని విమర్శించారని గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఓడిపోయిందని కాంగ్రెస్ అనడం శోచనీయమన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌కు ఆధారాలు అడిగి సైనికుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ఆ పార్టీ నాయకులు మాట్లాడటం సరికాదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు, గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు.

## పార్లమెంట్ వేదికగా అగ్రనేతల అరుదైన కలయిక

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ మధ్య పార్లమెంట్ వేదికగా ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వీరిద్దరూ ఒకరినొకరు పలకరించుకోవడమే కాకుండా, కాసేపు యోగక్షేమాలు చర్చించుకోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని శనివారం పార్లమెంట్ ప్రాంగణంలోని 'ప్రేరణ స్థల్' వద్ద ఘన నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి ప్రధాని మోడీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాని మోడీ కార్యక్రమానికి చేరుకోగానే, అక్కడ వేచి ఉన్న రాహుల్ గాంధీకి నమస్కరించారు. అనంతరం ఇరువురు నేతలు పక్కపక్కనే నడుస్తూ చాలా సేపు మాట్లాడుకున్నారు. ప్రధాని ఏదో చెబుతుండగా రాహుల్ గాంధీ తల ఊపుతూ వింటున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. వీరిద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేడి కొనసాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. అటు పార్లమెంట్‌లోనూ ఇరు వర్గాల మధ్య పోరు తారాస్థాయిలో ఉంది. ఇలాంటి ఉత్కంఠభరిత రాజకీయ వాతావరణంలో, దేశంలోని అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వకంగా పలకరించుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## కార్యకర్తల్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాలు తెలుసుకున్నారు. పార్టీ ఆవిర్భావానికి ముందు తర్వాతి పరిస్థితులు, తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికల్ని వారికి వివరించారు. వైకాపా వాళ్ల దుర్మార్గాలు, తాజా రాజకీయ పరిస్థితులు సామాన్య కార్యకర్తలకు సైతం అర్థం చేయించగలిగేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల్నీ ప్రజలకు తెలియజేయండి**

క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పడుతున్న ఆర్థిక ఇబ్బందుల్నీ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని చంద్రబాబు సూచించారు. "రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడంతో పాటు క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్‌గా తెదేపాను నిలపాల్సిన బాధ్యత కార్యకర్తలదే. రాబోయే ఏ ఎన్నికైనా తెదేపా ఓటుబ్యాంకు పెరగాలి" అని చంద్రబాబు అన్నారు. సోలార్ రూఫ్‌టాప్‌ల వల్ల బిల్లుల భారం తగ్గింది: సోలార్ రూఫ్‌టాప్‌ల వినియోగంతో విద్యుత్తు బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. "ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 వేల వరకూ రాయితీ ఇస్తున్నాం. పీఎం కుసుమ్ ద్వారా రాయితీ వస్తుంది. ఉత్పత్తైన సౌర విద్యుత్తును వినియోగించుకోగా మిలిగిన దాన్ని గ్రిడ్‌కు విక్రయించవచ్చు.. తద్వారా ఆదాయం వస్తుంది. వైకాపా ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపింది. మనం ఛార్జీల భారాన్ని తగ్గించాం. ఇంకా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని చంద్రబాబు తెలిపారు. మే 15న పంటలకు నీళ్లు ఇస్తామని చెప్పారు. జిల్లాల్లో యోగా గురువుల్ని నియమించి శిక్షణ ఇప్పిస్తామన్నారు. అనంతరం వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా మానవవనరుల విభాగం ఛైర్మన్ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు.

## టీజీ టెట్ నోటిఫికేషన్‌కు విద్యాశాఖ కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు సర్కారు గ్రీన్ సిగ్నలిచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ, పరీక్ష తేదీలపై చర్చించారు. ఈనెల 13వ తేదీన టీజీ టెట్ నోటిఫికేషన్ ఇచ్చేందుకు నిర్ణయించారు. ఒకవేళ 13వ నోటిఫికేషన్ వెలువడకుంటే ఈనెలాఖరులోగా టెట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ సన్నద్ధమవుతోంది. జూన్ రెండో వారంలో పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 3 నుంచి 20వ తేదీ వరకు జరిగిన టెట్ పరీక్షలకు మొత్తం 1.95లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో లక్ష మంది (51.37శాతం) అర్హత సాధించారు. మరోవైపు.. సుప్రీంకోర్టు తీర్పుతో టీచర్లకు టెట్ తప్పనిసరి అయింది. దీంతో జనవరిలో జరిగిన టెట్ పరీక్షకు 67,605 మంది ఇన్ సర్వీస్ టీచర్లు హాజరుకాగా.. వారిలో 37.893 మంది (57.76శాతం) క్వాలిఫై అయ్యారు. దీంతో మరో 30వేల మంది మాత్రమే టెట్ క్వాలిఫై కావాల్సి ఉంది. వారందరికీ మరో మూడు టెట్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంది. ఈసారి టీచర్లు తమ సత్తా చాటేందుకు రెడీ అవుతున్నారు. టెట్ పరీక్షలో ఒక్కసారి అర్హత సాధిస్తే డీఎస్సీ రాసేందుకు జీవిత కాలం వ్యాలిడిటీ ఉంటుంది. బీఎడ్, డీఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు ఎన్నిసార్లు అయినా టెట్ రాయవచ్చు.

## రాజ్యసభ రేసు

## భారీగా పెరుగుతున్న ఆశావహులు

విజయవాడ

తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

## టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0



విజయవాడ

తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ాఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ాఆఖ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ాఆఖ యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

నెల్లూరు




ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత? గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.

## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

తిరుపతి

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది.పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ స్థానాలతో పాటు ఉమ్మడి జిల్లాలో మరో లోక్ సభ స్థానం కూడా పెరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి రెండు పార్లమెంట్ స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో కొత్తగా ఏర్పడే పార్లమెంట్ స్థానం జనరల్ కేటగిరీ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాల కీలక నేతలు ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లాల విభజనతో ఇప్పటికే మూడు ముక్కలైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇప్పుడు నియోజకవర్గాల పెంపుతో పొలిటికల్ పవర్‌హౌస్‌గా మారబోతోంది. ఈ మార్పులు ఏ పార్టీకి కలిసి వస్తాయి? పాత నియోజకవర్గాల సరిహద్దులు ఎలా మారుతాయి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## జనారణ్యంలోకి జంతువులు

కర్నూలు

రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ–వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

## పాతబస్తీ మెట్రోకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు. పాతబస్తీ వాసుల చిరకాల స్వప్నమైన మెట్రో పనులను పర్యావరణ హితంగా పూర్తి చేయడమే లక్ష్యంగా హామల్ అడుగులు వేస్తోంది. టెండర్లు దక్కించుకున్న సంస్థ ఈ పనులను మూడు నెలల గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చెట్లను వేళ్లతో సహా పెకిలించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. మెట్రో రెండో దశ విస్తరణలో భాగంగా పాతబస్తీ లైన్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. దారుల్షిఫ, పురానీ హవేలీ, ఈతేబార్ చౌక్, ఆలిజా కోట్లా, లాల్ బజార్, మీర్ ఆలం మండి వంటి రద్దీ ప్రాంతాల గుండా ఈ రైలు ప్రయాణించనుంది. ఇరుకైన రహదారులు చారిత్రక కట్టడాల మధ్య మెట్రో పిల్లర్ల నిర్మాణం సవాలుగా మారింది. ప్రస్తుతం చెట్ల మార్పిడి ప్రక్రియ పూర్తికావడంతో సివిల్ పనులకు మార్గం సుగమం కానుంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో ఎదురైన న్యాయపరమైన సాంకేతికపరమైన ఇబ్బందులన్నీ తొలగిపోవడంతో పనులు వేగవంతం అయ్యాయి. చెట్ల తరలింపు ప్రక్రియలో పర్యావరణ నిపుణుల పర్యవేక్షణ ఉంటుంది. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయితే పాతబస్తీ నుంచి నగరంలోని ఇతర ప్రాంతాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది. ట్రాఫిక్ కష్టాల నుంచి స్థానికులకు విముక్తి లభిస్తుంది. వచ్చే మూడు నెలల్లోగా చెట్ల తరలింపు ప్రక్రియను ముగించి పిల్లర్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని హామల్ భావిస్తోంది. పర్యావరణాన్ని కాపాడుతూనే అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం

-మొదటిపేజీ తరువాయి

సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు.కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ–ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

## నేడే తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## ఉదయం 11 గంటలకు విడుదల




తెలంగాణ

తెలంగాణలో లక్షలాది మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం అనగా ఏప్రిల్ 12న ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కానున్నాయి. దీనిపై ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు రాసిన సుమారు 9.97 లక్షల మంది విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఏడాది ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగాయి. ప్రథమ సంవత్సర పరీక్షలకు 4.41 లక్షల మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు సుమారు 5.07 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన తక్కువ కాలంలోనే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను సిద్ధం చేసినట్లు బోర్డు కార్యదర్శి వెల్లడించారు.

## వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

విజయవాడ



వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.

బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే? వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

# లక్ష్మీపురం పంచాయతీలో సమస్యలను పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు**



**ఎటపాక, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని సుమారు పది గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేను కలిసి స్థానిక సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పట్టుచీర, పాలమడుగు గ్రామాల్లో రైతుల ప్రయోజనార్థం త్రీ-ఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. కన్నాపురం గ్రామం, లక్ష్మీపురం వాగు గుంపు ప్రాంతాల్లో సాగునీటి కోసం సోలార్ మోటార్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తునికిగుట్ట, బూరుగువాయి గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ కొత్త డీటీఆర్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి వేయాలని, బూరుగువాయి తండా మరియు లక్ష్మీపురం చర్చి గుంపు ప్రాంతాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని విన్నవించారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెల్లం సత్యం, పెనుబల్లి సీతయ్య, మడివి జస్వంత్, పెనుబల్లి బాలరాజు, నాగరాజు, కురసం ముత్తయ్యతో పాటు లక్ష్మీపురం పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు...



**గోకవరం ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11::** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం గ్రామంలోని పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయం, దేవిచౌక్ కనక దుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన, మజ్జిగ, త్రాగునీటి చలివేంద్రాలను ఎస్ఐ బి. నాగమణి, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ప్రారంభించారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు, ప్రజల దాహార్తి తీర్చడం కోసం, ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కంబాల శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కరిబండి వెంకటేశ్వరరావు, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, మంగ రౌత్ పద్దరాజు, సుబ్బారావు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం విరమణ అభినందన సభ మరియు బుక్ లాంచింగ్ నిర్వహించిన డిస్టిక్ మాజీ రిజిస్టర్ చిలుకూరు కుమార్ స్వామి రెడ్డి






**ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి న్యూస్ రాయసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీ గ్రామానికి చెందిన చిలుకూరు కుమార్ స్వామి రెడ్డి మారుమూల గ్రామంలో పుట్టి తెలుగులో అభ్యసించి మరియు ఎస్.కె యూనివర్సిటీలో చదివి సబ్ రిజిస్టర్ గా ఉద్యోగంలో చేరి ఎంతోమందికి పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ మరియు వృత్తిలో కూడా మంచి పేరు తెచ్చుకొని చివరకు డిస్టిక్ రిజిస్టర్ గా శ్రీకాకుళం కు ట్రాన్స్ఫర్ అయి అక్కడ కూడ ఒక నెల కాలం లోనే మంచి పేరు సాధించి అక్కేడే డిస్టిక్ రిజిస్టర్ గా రిటర్డ్ అయి ఇంగ్లీషులో మంచి వచ్చాతుర్యం గల వాడిగా పేరు పొంది చిన్న పెద్ద తేడా లేక అన్ని రంగాలలోను మంచి పేరు సంపాదించి న వ్యక్తి గా పేరు పొంది నిరంతరం నవ్వుతు ఉండే వ్యక్తిగా పేరు పొందిన వ్యక్తి చిలుకూరు కుమారుస్వామి రెడ్డి అని మనం ఫ్రెండ్స్ తో చిన్న పెద్ద తేడా లేక అందరిని మంచి నడవడిక లో నడిపిశీచిన వ్యక్తి గా అలాగే బ్రిలియంట్ ఇంగ్లీష్ యూజ్ బుక్ ను దాదాపు గా 6 సంవత్సరాలు సబ్ రిజిస్టర్ బుక్ ను రచయించి శనివారం నాడు ప్రారంభించారు. ఇందుకు ముఖ్యకరణం అయినా ఆలూరు సాశీబశివరెడ్డి, మనం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు దాదాపుగా 200 మంది పాల్గొన్నారు ఇందుకు సహకరించిన వైఎస్ఆర్సిపి స్టేట్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివ రెడ్డి గారికి మరియు మనం ఫ్రెండ్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 200 జయంతి



**చింతూరు ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** చింతూరు డివిజన్ చింతూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో సాంఘికసంక్షేమ అధికారి తాతాజీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి 200 ల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చదలవాడ కృపాకర్ హాజరై య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 మహారాష్ట్రలోని సతార్ జిల్లాలో జన్మించారన్నారు. అంటరానితన ము కుల వివక్షత పైన అలాగే బాలికల విద్య కొరకు సావిత్రిబాయి పూలేని వివాహం చేసుకొని భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారు 1872లో సత్యశోధక స్థాపన చేసి వివాహ వ్యవస్థలో సంస్కారం తీసుకొచ్చారని అంబేద్కర్ గారి గురువు అయినటువంటి పూలే భారతదేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన మహానీయుడు జయంతి జరుపుకోవడం ఎంతో ధన్యత అని ఆయన సేవలను కొనియాడారు వెలుగుబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారు చేసిన సంఘసంస్కర్త పూలే ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని మహిళా విద్య కోసం ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడుగా చుక్కా అంజనప్ప నియామకం



**రాయచోటి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడుగా చుక్కా అంజనప్పను నియామకం చేసినట్లు వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. చుక్కా అంజనప్ప చిన్నమండెం వాసి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ,చురుగ్గా పార్టీ కార్యక్రమాలలోనూ పాల్గొంటున్నారు. అతని సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడి గా నియమించారు. పార్టీఅధినేతలకు కృతజ్ఞతలు తెలిపిన అంజనప్ప. తనను ఎస్ సి సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి,రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి, ఎంపీ మిథున్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు గారికి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు గారికి తదితర పార్టీ అధినేతలకు చుక్కా అంజనప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా తనపై ఎంతో నమ్మకంతో ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడి పదవి ఇచ్చిన పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చుక్కా అంజనప్ప ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి ఎస్ సి వర్గాలను మరింత దగ్గరకు చేర్చి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# విద్యావేత్త గొప్పభారతసంఘ సంస్కర్త!..

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి!..**
**మహాత్మా జ్యోతిరావు పూలే!..**
**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆనాడు కుల మత మూఢనమ్మకాల విశ్వాసాల పై ప్రజలకు అవగాహన కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్, గురువు మహాత్మా జ్యోతిరావుపూలే జన్మదిన వేడుకలు వరరామచంద్రాపురంలోని, రేఖపల్లి,తెలుగుదేశం పార్టీ కార్యాయలంలో ఘనంగా నిర్వహించామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వివరించారు. శనివారం జయంతి సందర్భంగా వి.ఆర్.పురం, మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఆధ్వర్యంలో ఉదయం. 10 గంటల కు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులు. ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సీనియర్ నాయకులు సమక్షంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. హాజరైన నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు మండల ప్రధాన కార్యదర్శి పాలెం రామారావు గారు బిజెపి అధ్యక్షులు రాంబాబు గారు జనసేన అధ్యక్షులు మొలకాల సాయి, బీరక సూర్య ప్రకాష్, బుర్ర ఆదినారాయణ ముత్యాల చంద్రశేఖ బాగుల అంజన్ రావు, ప్రమీల ముత్యాల మల్లికార్జునరావు పట్టి సత్యనారాయణ సూరిబాబు, అప్పాజీ, గౌతమ్,రాము, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం పూలే పోరాటం చిరస్మరణీయం



**బాపట్ల, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు అభిప్రాయపడ్డారు. ఆయన జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు పూలే చేసిన కృషి అపూర్వమని తెలిపారు. వితంతువుల సంక్షేమం, మహిళా విద్యాభివృద్ధి, కులవ్యవస్థ నిర్మూలన వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించేందుకు పూణేలో పాఠశాల స్థాపించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమసమాజం సాధ్యమవుతుందని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సీఐ నారాయణ, సోషల్ మీడియా సీఐ సూర్యనారాయణ, మహిళా పీఎస్ సీఐ ఉమేష్, ఆర్ఎస్ఐ శ్రీనివాసరావు, సీసీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతీరావ్ పులే 199వ జయంతి



**గుంతకల్లు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వైవీర్ క్యాంప్ కార్యాలయంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడ, సంఘసేవకు డటైన జ్యోతీరావ్ పులే 199వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం మాజి శాసన సభ్యులు, సమన్వయకర్త వై. వెంకట రామి రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన స్మరిస్తూ మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న పులే తన అనుచరుల తో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటా నికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు, మండల నాయకులు గ్రామ మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విహార యాత్రలో విషాదం. సోకిలేరులో పడి వ్యక్తి మృతి



**చింతూరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** చింతూరు మండలంలోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మారేడుమిల్లి ఘాట్ రోడ్లో సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద వాగులో దిగి ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు లోకి వెళితే ఏలూరు జిల్లా పెదవేగి మండలం రామసింగారం గ్రామానికి చెందిన కంతాటి రమేష్(28) అనే వ్యక్తి తన స్నేహితులతో విహారయాత్రకు మారేడుమిల్లి ఘాట్ రోడ్డు కి శనివారం బయలుదేరారు. సోకులేరులో సరదాగా స్నానాలు చేద్దామని అందరూ దిగారు. లోతు తెలియకపోవడం వల్ల నీటిలో మునిగి రమేష్ మృతి చెందాడు. మృతి చెందిన రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చింతూరు సిఐ గోపాలకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై అబ్దుల్ నాసిర్ హుస్సేన్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు...

## బీరం విద్యార్థుల ప్రతిభ ఆల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు



**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** యునైటెడ్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (యు ఎల్ ఎమ్ ఓ) పరీక్షలో బీరం విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గొప్ప విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో బీరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈ పరీక్షలో విద్యార్థి బీరం స్వశ్రీత్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 9వ ర్యాంక్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతను గోల్డ్ మెడల్, నగదు బహుమతి మరియు ఆన్లైన్ శిక్షణ తరగతులకు అర్హత సాధించి ప్రతిభను చాటుకున్నాడు. అదేవిధంగా ఏ. మహేష్ నాయుడు, ఆర్. రాజేష్, పి. నరసింహారెడ్డి విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు మరియు ఆన్లైన్ క్లాసులకు అర్హత సాధించి తమ ప్రతిభను నిరూపించారు. మరియు పి. మొహమ్మద్ నౌమన్, ఏ.వి. భువనేశ్వర్, జి. వంశీధర్ యాదవ్, శాంసన్ క్రిస్టియాని, ఎం. కేతన్ నాయుడు, జి. జాశ్రీతారెడ్డి, ఎం. శ్రీజ నని, ఎన్. జితేష్, పి. ఆఫియా సుల్తానా, పి. తన్విత రెడ్డి, పి. వాణిశ్రీ చెన్న వంటి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించారు. ఈ విజయంతో బీరం విద్యాసంస్థల ప్రతిష్ఠ మరింత పెరిగింది. విద్యార్థుల ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకొని విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపాల్ హేమచంద్ర విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్ల ఈ విజయం సాధించడంతో అభినందించారు.

# అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగిద్దాం: సిపిఎం పిలుపు

**ఘనంగా కామ్రేడ్ బండారు సూర్యనారాయణ 34వ వర్ధంతి సభ**

**గొల్లగట్ట కేంద్రంగా పార్టీ బలోపేతానికి విశేష కృషి**

**ఎమర్జెన్సీ కాలంలో నాయకులకు అండగా నిలిచిన త్యాగధనుడు**







**ఎటపాక, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**అమరవీరుల ఆశయ సాధన కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎటపాక మండలం గొల్లగట్ట గ్రామంలో అమరజీవి కామ్రేడ్ బండారు సూర్యనారాయణ 34వ వర్ధంతి సభను పార్టీ మండల కార్యదర్శి కాకా అర్జున్ అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.బి.జి. తిలక్ పార్టీ జెండాను ఆవిష్కరించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎం.బి. నర్సారెడ్డి అమరవీరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐ.వి., భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తదితరులు ప్రసంగిస్తూ బండారు సూర్యనారాయణ సేవలను కొనియాడారు. 1950లోనే పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై గొల్లగట్టలో పార్టీ శాఖను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. గిరిజన సమస్యలపై, ఫారెస్ట్ వెట్టిచాకిరీపై, మేకల పుల్లరి దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ బలోపేతాన్ని సహించలేని నాటి పీపుల్స్ వార్ నక్సలైట్లు సూర్యనారాయణ మరియు ఆయన సోదరుడు శ్రీరామమూర్తిపై భౌతిక దాడులకు పాల్పడి, కాళ్లు చేతులు విరగ్గొట్టినా.. ప్రాణహాని ఉందని హెచ్చరించినా ఆయన వెనక్కి తగ్గలేదని నాయకులు గుర్తుచేశారు. ఆ మొక్కవోని ధైర్యమే రాయనపేట పంచాయతీ లో సిపిఎం జెండా ఎగరడానికి, 25 ఏళ్ల పాటు ఏకధాటిగా పార్టీ విజయం సాధించడానికి పునాది వేసిందన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో ప్రాణాలకు తెగించి పార్టీ నాయకులకు ఆశ్రయం కల్పించిన గొప్ప కుటుంబం వారిదని కొనియాడారు. సూర్యనారాయణ వారసత్వంగా ఆయన ముగ్గురు కుమారులు పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ రైతు సమస్యలపై పోరాడటం అభినందనీయమన్నారు. చివరి శ్వాస వరకు ఏపీ రైతు సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులుగా ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ. పద్మ, దేగల మాధవరావు, పులుసు బాలకృష్ణ బుద్దుల భద్రయ్య, సవలం రాము, పూనెం వెంకట్రావు, గద్దల హుస్సేన్, తోట శ్రీను, పెనుబల్లి భీష్మారావు, ఎం. సుబ్బలక్ష్మి, కే. శ్రీనివాస్, బండారు ప్రతాప్, బండారు సుందరయ్య, బండారు చిన్న, సింగ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు, పింఛన్లు, వ్యవసాయ భూమి కొరకు ఈనెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ పిలుపు**




**రాయచోటి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ప్రజల నివాస స్థలాలు ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల కేటాయింపు పింఛన్ల కోసం ఈ నెల 13వ తేదీన మదనపల్లెలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య గారు హాజరవుతున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. మహేష్, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట లో నివాస స్థల అర్జీదారులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది పేదలు ఇప్పటికీ నివాస స్థలాలు, గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో3 సెంట్లు నివాస స్థలం ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక హక్కైన నివాసాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని, వెంటనే చర్యలు తీసుకుని అర్హులందరికీ స్థలాలు, ఇళ్లు కేటాయించాలని వృద్ధాప్య వితంతు వికలాంగులకు అర్హత ఉన్న వారందరికీ పిన్షన్ సౌకర్యం కల్పించాలని వీటితోపాటు భూమిలేని నిరుపేదలకు వ్యవసాయపు పంపించిన చేయాలని అరికట్టాలని డిమాండ్ చేశారు. పై సమస్యల అన్నిటిపై ఈనెల 13న నిర్వహించనున్న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మహిళా సంఘం పట్టణ నాయకురాలు బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పట్టని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**దేశానికి వెన్నెముక రైతే అంటారు గాని సమస్యలు మాత్రం పరిష్కరించరు**

**రైతు సమస్యల పరిష్కార దిశగా పోరాటాలకు సిద్ధం కావాలి**

**రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిలుపు**



**రాయచోటి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** దేశానికి వెన్నుముక రైతు అని ప్రతి ప్రభుత్వాలు చెప్పడమే గాని రైతుల సమస్యల పరిష్కరించే ప్రభుత్వం ఒకటి రావడం లేదని కావున రైతుల సమస్యల పరిష్కార దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రైతు సంఘం పతకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11 న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ (ఏ ఐ కెఎస్), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జమీందారీ ,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి మరియు భూ సంస్కరణల కోసం స్థాపించబడిన భారతదేశపు ప్రముఖ రైతు సంస్థ. స్వామి సహజానంద్ సరస్వతి జాతీయ అధ్యక్షులుగా ఎన్.జి. రంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నాయకత్వంలో వలస మరియు భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేయడమే లక్ష్యంగా ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం రైతుల సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించిన సంఘం రైతు సంఘం అని వారు కొనియాడారు. కానీ నేడు దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి పాలకులు రైతుల ను నట్టేట ముంచుతున్నారని పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని రైతులకు అందించాల్సినటువంటి ఎరువులు సకాలంలో అందించక పండించే పంటలు అకాల వర్షాలతో దెబ్బ తిన్న రైతులను ఆదుకోవాలని ఆలోచన ఈ ప్రభుత్వాలకు లేకుండా పోయిందని. మొక్కుబడి గా రైతుల పెట్టిన పెట్టుబడులకు కనీసం కూడా నష్టపోయిన రైతులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి రీ సర్వే పేరుతో చేస్తున్న సర్వేలో రైతుల పాలిట శాపాలుగా మారాయిని వారన్నారు. 50 సంవత్సరాల దాటిన రైతులకు 10,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులలో జరుగుతున్నటువంటి బ్రోకర్ల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారని అధికారులు పట్టినట్టు వివరిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రైతులు కాపాడుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు రైతు సంఘం రాయచోటి అధ్యక్షులు హరినాధ నాయుడు కార్యదర్శి అంజాద్ అలీ ఖాన్, షబ్బీర్ భాష, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముల స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రూ.20 లక్షల రూపాయల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో శ్రీరాముల స్వామి నూతన దేవాలయం ఏర్పాటు**

**రామాపురం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, హసనాపురం గ్రామం, హరిజనవాడ లో శ్రీ సీతారాముల స్వామి గుడి నూతన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిభూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేవాలయాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకులు నాగ సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, వినోద్ రెడ్డి, హరినాద్ రెడ్డి,ఇరుగుర్రెడ్డి,జయరాం రెడ్డి, శివారెడ్డి,సహదేవరెడ్డి,అల్లా బకాష్, ఇరగయ్య మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు బానిసలు అవ్వొద్దు. ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి



**చింతూరు ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని విద్యార్థులను ఉద్దేశించి చింతూరు ఎక్సైజ్ సిఐ విజయలక్ష్మి పేర్కొన్నారు. డిప్యూటీ ప్రొహిబిషన్ ఱ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు చింతూరు ఎక్సైజ్ శాఖ అధికారులు చింతూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గంజాయి, మత్తు పదార్థాలు, నాటు సారాయి, అలవాట్ల గురించి, వాటి వల్ల వచ్చే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వై వి వి ఎస్ ఎల్ స్వామి, ట్రైనీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ భద్రం, పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ వి ఐ ఎస్ కళాశాలలో సందడిగా ఫేర్వెల్ వేడుక




**గుంతకల్లు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం ఉరవకొండ రోడ్డులో ఉన్న ఎస్ వి ఐ ఎస్ కళాశాలలో శనివారం ఫేర్వెల్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూనియర్లు సీనియర్లకు ఫేర్వెల్ పార్టీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ డాక్టర్ ఆర్ మంజునాథ్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కళాశాల కరస్పాండెంట్ బి.ఓంకారప్ప మాట్లాడుతూ విద్య అనేది నిరంతరం ప్రక్రియని మనిషి ఉన్నంతకాలం విద్య నేర్చుకోవడం నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథీగా శ్రీ వాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ మల్లికార్జున రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశానికి విద్యార్థులు దిశా నిర్దేశమని, విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. కళాశాల ట్రెజరర్ బి. గురురాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాధించి తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సాగర్, వరప్రసాద్, మౌళి, నిర్మల, కళాశాల ఏవో మదన గోపాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా

**--కుల వివక్ష నిర్మూలనకు, మహిళా సాధికారతకు పూలే మార్గదర్శనం.**

**--ఎంపీటీసీ కరకా వెంకటరమణ కార్యక్రమం నిర్వహించారు.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11 :**పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ఉన్న మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం "జోహార్ మహాత్మా పూలే" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రమణ మాట్లాడుతూ, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు మహాత్మా జ్యోతిభా పూలే చేసిన కృషి అపారమని తెలిపారు. కుల వివక్షపై పోరాడుతూ మహిళల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. భావి తరాలకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపిజెన్కో డొంకరాయి క్యాంప్ ఏ.డీ.ఈ శివశంకర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఇతర ప్రసంగకర్తలుగా ఎపిజెన్కో విజిలెన్స్ ఎస్సై శివరాంబాబు, యూనియన్ నాయకులు వై.వి. రమణ, జి. శ్రీనివాసరావు, రమణ మూర్తి, టిడిపి నాయకుడు ఎం. యాకోబు, ఎంవివి సత్యనారాయణ, వేణు, శివ, అనీల్, శాంతి, భాగ్య, పూర్ణ, నూకరత్నం తదితరులు మహాత్మా పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగులు, వర్తక సంఘ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు యర్రబల్లె ఓబయ్య.**



**గోపవరం ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** భారతీయ సామజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియ ఉద్యమకారుడు,కుల వివక్ష, అంటరానితనం, లింగ అసమానతలకు వ్యతిరేకంగాను, మహిళా విద్య మరియు దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈరోజు బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్ లో ఉన్న ఆయన యొక్క విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు యర్రబల్లె ఓబయ్య,జాతీయ నాయకులు సిరంగి దేవానందం, డాక్టర్ హెచ్. వెంకటసుబ్బయ్య ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఎస్. బాలయ్య, వద్ది పోగు రవి, ఎస్. జయచంద్ర, ఎస్. డేవిడ్, హెచ్.రమణ,, శ్రీను ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు సౌర వెలుగులతో నింపడానికి కూటమి ప్రభుత్వం కృషి

రాయచోటి నియోజకవర్గంలో తొలి దశలో 2,784 ఎస్సీ ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు మంజూరు

ఒక్కో యూనిట్‌కు రూ.1.20 లక్షల వ్యయంతో తొలి దశలో రూ.33.40 కోట్ల వ్యయం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సూర్య ఘర్ పథకం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**చిన్నమండెం, ఏప్రిల్ 11:** ఎస్సీ, ఎస్టీ పేదల ఇళ్లను సౌర వెలుగులతో నింపి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని బాపూజీ నగర్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలకు పీఎం సూర్యఘర్ పథకం కింద అమర్చిన 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారుల గృహాలపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాయచోటి డివిజన్ లోని ఆరు మండలాల్లో తొలి దశలో 2,784 మంది. ఇప్పటికే వంద ఇళ్లపై వీటి ఏర్పాటు పూర్తయింది. చిన్నమండెం మండలంలో 68 పూర్తయ్యాయి. దేవగుడిపల్లె గ్రామం బాపూజీనగర్ కాలనీలో 36 కుటుంబాల ఇళ్లపై అన్ని పనులు పూర్తిచేశారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్వావలంబన సాధనలో ఈ పథకం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి గృహానికి 2 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా కుటుంబాలకు నెలవారీ విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 8,256 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా, తొలి దశలో 2,784 ఎస్సీ ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయని, మొత్తం 5.568 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం ఏర్పడనుందని మంత్రి వివరించారు. ఒక్కో యూనిట్‌కు సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో, తొలి దశలో రూ.33. 40 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు అమలు అవుతోందన్నా రు. చిన్నమండెం మండలంలో 968 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులలో 473 గృహాలకు సోలార్ యూనిట్లు మంజూరు చేయగా, అందులో 75 యూనిట్లు ఇప్పటికే పూర్తి చేయబడ్డాయని తెలిపారు. బాపూజీనగర్ కాలనీలో మొత్తం 83 మంది వినియోగదారులలో 36 గృహాలకు సోలార్ యూనిట్లు పూర్తిచేసి, 72 కిలోవాట్ల విద్యుత్ సామర్థ్యం ఏర్పాటు చేయబడిందని, దీనికి రూ.43.20 లక్షల వ్యయం జరిగినట్లు వెల్లడించారు. సూర్య ఘర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా తమ ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్ అమర్చుకొని విద్యుత్తును ఆదా చేసుకోవడంతో పాటు, మిగులు విద్యుత్తును గ్రిడ్ కు అమ్మడం ద్వారా ఆర్థిక లబ్ధి కూడాపొందవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకం గ్రామీణ ప్రజల జీవితాల్లో ఆర్థిక భారం తగ్గిస్తూ, శాశ్వత విద్యుత్ పరిష్కారాన్ని అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని, అధికార యంత్రాంగం సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని విస్తరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక జ్యోతిరావు పూలే



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బద్వేల్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాల వంటి అన్యాయాలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేసిన మహానీయుడని, ముఖ్యంగా మహిళల విద్య కోసం, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యే సమాజ మార్పుకు ప్రధాన మార్గమని భావించిన పూలే బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, తన జీవిత సహచరిణి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం ద్వారా భారతదేశంలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారన్నారు. సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి సమాజంలో సమానత్వం, సత్యం, న్యాయం కోసం కృషి చేశాడన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల వివక్షతను తీవ్రంగా నిరసించడమే కాకుండా ప్రతి మనిషి సమానమేననే భావనను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేశాడన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని, బాల్య వివాహాలను వ్యతిరేకించడంతోపాటు, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేశారని తెలిపారు. మహిళలకు సమాజంలో గౌరవం స్వేచ్ఛ, సమాన హక్కులు ఉండాలని నినదించారని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన సేవాతత్పరుడన్నారు. సామాజిక సంస్కర్తగా, విద్యావేత్తగా, మానవతావాదిగా ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శమని, నేటి పాలకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న అసమానతలు, కుల వివక్షత, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడం, మహిళా సాధికారతకు పాటుపడటం కోసం నేటి యువత, సామాజిక చైతన్యం కలిగిన ఉపాధ్యాయ లోకం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే పూలేకు మనం అర్పించే ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య గౌరవ సలహాదారు ధనుంజయ అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రనాథ్ ఉపాధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య, ఆనందరావు ప్రసాద్ లక్ష్మీనరసయ్య లక్ష్మి రెడ్డి శ్రీరాములు రాఘవరెడ్డి చిన్నరాయుడు సుబ్బరాయుడు ఇస్మాయిల్ సంజన కొండయ్య ఒక రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన చైత్ర మాసం పూజా కార్యక్రమం



**గోపవరం ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా రాహు కాలం హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణ పలు రకాల పుష్పలాతో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు తదుపరి ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ చైత్ర మాసంలో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని అలాగే ఈ నెల 29 నుంచి స్వామి వారి బ్రమోత్సవాలు ప్రారంభం అవుతాయి 29, 30 న పలు రకాల పూజలు హోమాలు ఉం టాయి,అని మే 1 స్వామి తిరు కళ్యాణ మహో త్సవం ఉంటుంది చాందిని బండ్ల ఉత్సవం గ్రామోత్సవం,2 వ తేది న పులంగి సేవ,బండ్ల ఎద్దుల పోటీ లు ఉంటాయి అని 3 వ తేదిన గ్రామంలో స్వామి చలవ పంపకం ఉంటుంది అని తెలిపారు,ప్రతి ఒకరు సకుటుంబ సమేతగ ముగా స్వామి వారి పూజ,తిరు కళ్యాణం ను తిలకించి స్వామి వారి కళ్యాణ తాంబూలం, సంపూర్ణ ఆశీర్వాదం పొదగలరు అని ఆలయ నిర్వహకులు తెలిపారు,తదుపరి స్వామి వారిని దర్శన కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు మడకరవారి పల్లె గ్రామానికి చెందిన డబ్బుగుడ్ల.అయ్యవారయ్య ధర్మపత్ని దేవి గార్లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# జనగణన నమోదు పై శిక్షణా కార్యక్రమం




**తాళ్లపూడి, ఏప్రియల్ 11, ప్రజాజ్యోతి న్యూస్** జనగణన 2027 కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం శనివారం తాళ్లపూడి మండల కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్ఓ సి హెచ్ నాయుడు మాట్లాడుతూ మొదటి బ్యాచ్ కు మూడు రోజులు పాటు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని మొదటి రెండు రోజులు తరగతిగది శిక్షణ మూడవరోజు ఫీల్డ్ నందు శిక్షణ మరియు యాప్ వినియోగం, మెళకువలు , ఫీడ్ బ్యాక్, సలహాలు మొదలగు విషయాలపై చర్చించామన్నారు. అనంతరం సెన్సెస్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించామన్నారు. ఏప్రియల్ 16 వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజలు తమ కుటుంబానికి సంబంధించిన 33 రకాల సమాచారాన్ని అధికారిక వెబ్సైట్ లేదా యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు పూర్తయ్యిన తర్వాత పొందే స్వీయ గణన నంబరు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు. మే 1 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు జనగణనకు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో ప్రజల నుంచి సమాచారం ఎలా సేకరించాలిసమాధానాలను ఎలా నమోదు చేయాలి అనే అంశాలను వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రుచిత, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూఅధికారులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## పూలే ఆశయాలే... స్ఫూర్తివనం

-------- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**హోళగుంద, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి న్యూస్:** –సమాజంలో అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయలే స్ఫూర్తిగా, ఆ మహాత్ముడి ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సామాజిక విప్లవకారుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ గౌడ్,నాయకులు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్ ను నాయకులు,ప్రజలు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రి స్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, మల్లయ్య,యువ నాయకులు భువనేష్ గౌడ్,రంజిత్ గౌడ్,ముల్లా వలి, దుర్గయ్య,పంచగుండిగ వెంకటేష్, మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్,యువ నాయకుడు గిరి,తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి.వీరేష్, సింధువాలం మల్లి,బాగోడి రాము, జనసేన వెంకటేష్, గోవర్ధన్, వీరేష్, మల్లయ్య,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



గుంతకల్లు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు తోక. భారతి తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే199 జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పోరాట సమితి తోక. భారతి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య వ్యక్తిగా హాజరైన ఎన్. నీలకంఠ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, దేశంలోనే అంటరానితనంను ఎదిరించిన మొట్టమొదటి సంఘ సంస్కర్తగా నిలిచి, విద్యా ద్వారా సమాజంలో ఉన్న అసమానతులను రూపుమా పాలని 18వ శతాబ్దంలోని మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే దంపతులు ప్రయత్నించారు. మొక్కవో ని వారి దీక్ష వల్ల అప్పటి సమాజంలో హీన స్థితిలో ఉన్న బడుగు బలహీన వర్గాలు మరియు స్త్రీల జీవితాలకువారు అండగా నిలిచి, భర్త జ్యోతిబాపూలే ప్రోత్సాహంతో స్వయంగా చదువుకున్న సావిత్రిబాయి దేశంలో మహిళా విద్యకు దారి దీపం అయ్యింది. మహాత్మా జ్యోతిబాపూలే (1827–1890) బహుజనుల, మహిళల మరియు అణగారి న వర్గాల విద్యా వ్యాప్తికి, సామాజిక సమానత్వానికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు. కుల వివక్ష, అంటరానితనానికి వ్యతి రేకంగా సత్యశోధక్ సమాజ్ (1873) స్థాపించి, స్త్రీ విద్య, వితంతు పునర్వివాహాలు మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయు డు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఎన్. మోహన్, లక్ష్మీనరసమ్మ, మొండ్ల.కేశవ, ప్రవీణ్,ఆనంద రాజు, బి ఎస్ పి నాయకులు పరశురాముడు, యు.రాజు, నవీన్ కుమార్, మస్తాన్, బి. రామాంజనేయులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి-శతాబ్ది జయంతి వేడుకలు...

ఎంపీడీవో కార్యాలయంలో

పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం..



**చాగలమర్రి , ఏప్రిల్ 11( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవోలు తాహిర్ హుస్సేన్, తారకేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉంటూ పూలే నడిచిన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని వివక్షత తొలగిస్తూ బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు పూలే ఎంతో సహకరించారన్నారు. ఇంటికి వెలుగు ఇల్లాలే అని తన సతీమణికి జ్యోతిరావు పూలే విద్యాభ్యాసం నేర్పించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. విద్యా వ్యాప్తి కోసం వారు చేసిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే నడిచిన మార్గంలో అనేకులు నడిచి సమాజ సేవ చేసి గుర్తింపు పొందారన్నారు. సతీసహగమనం, వితంతు వివాహాలను ప్రోత్సహించి కులమత, లింగ వివక్షతలపై పోరాటం చేసిన యోధులు జ్యోతిరావు అని కొనియాడారు. జ్యోతిరావు జన్మించి రెండు వందల సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎందరో మహనీయుల ఆశయాల సాధన కోసం మనందరం ఎంతో సమాజ సేవ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఏవో బాబు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ బోర్డు సీనియర్ అసిస్టెంట్ నాగమణి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**గుంతకల్లు యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే,జయంతి**

**గుంతకల్లు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్బన్ మరియు రూరల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని సరోజినీ నాయుడు మున్సిపల్ హై స్కూల్ నందు శనివారం ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్షులు శంకరయ్య, జిల్లా నాయకులు రాఘవేంద్ర రాజ్ కుమార్ రామాంజనేయులు మహిళా విభాగ కన్వీనర్, కల్పన ముఖ్య వక్తలుగా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11 జన్మించారు. ఆయన చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడం వలన చిన్నతనంలోనే అనేకమైన ఇబ్బందులు సమస్యలను ఎదుర్కొని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సాంఘిక దురాచారాలు, మూఢనమ్మ కాలు, విశ్వాసాల పైన ప్రజల కు చైతన్యం కలిగించే అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిం ది. ముఖ్యంగా స్త్రీ విద్యకు, మొదటి, ప్రాధాన్యతనిస్తూ తన భార్య అయిన సావిత్రి బాయి పూలే కి



తను విద్య నేర్పించి స్త్రీల కోసం మొట్ట మొదటి పాఠశాల ఏర్పాటు చేసిన సంఘసంస్కరణ వాది మహాత్మ జ్యోతిరావు పూలే అని, అలాగే సమాజంలో ఉన్న వర్ణవ్యవస్థకు, జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి , బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన మహనీయుడని సమాజంలో వితంతు పునర్వివాహాల కోసం పోరాడాలని అందు కోసమే ఆయనకు మహాత్మా అని బిరుదు పొందాడని తను స్థాపించిన సత్యశోధక్ సమాజం ద్వారా దళితులు, శూద్రుల అభ్యున్నతికి, బ్రాహ్మణ వారి ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి పురోహి తులు లేకుండా సత్యసాధన కు, సమాన హక్కులకు దారి తీసే విధంగా ఉద్యమ పోరాటం చేశారని, వితంతు శిశు సంరక్షణ కోసం, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిన మహనీ యుడు మన మహాత్మ జ్యోతిరావు పూలే గారని ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తుకు చేసుకొని ఆయన జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే మహాత్మ జ్యోతి రావు పూలే గార్లకు ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూటీ ఎఫ్ సీనియర్ నాయకులు, రామ్మో హన్ యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు, ఎల్లన్న ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కౌన్సిలర్స్, రేవన సిద్దయ్య, శంకర్ నాయక్, కోశాధికారి పెన్నయ్య, మహిళా కార్యకర్త లు కల్పనా, కస్తూరి, మండల నాయకులు, సుధాకర్, తమ్మా రెడ్డి, రాజు, పెద్దయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## 13 న మండల సర్వ సభ్య సమావేశం



**హొళగుంద, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి న్యూస్:-** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 13 న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలలిత తెలిపారు. మండల ఎంపీపీ తంబాకు నూర్జహన్ అధ్యక్షతన జరిగే సమావేశానికి అన్ని శాఖల అధికారులు అజెండాలో చూపిన అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ముం దుగానే అందజేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు అధికారులు మండల సర్వ సభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## సంచార మొబైల్ వాహనం ద్వారా ఆరోగ్య పరీక్షలు క్రిష్టిపాడు



**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 11.( టి. అఖిల్ రిపోర్టర్ )**సంచార వాహనం మొబైల్ ద్వారా ఆరోగ్య పరీక్షలు డాక్టర్ వెంకటశివ ఆధ్వర్యంలో దీర్ఘ కాళికా వ్యాధుల వారికి. గర్భవతులకు. చిన్నపిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## కోగంటి సత్యం విద్యార్థి చదువు నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక చేయూత...!!!



**జి .కొండూరు :( ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లోని నాలుగో తరగతి చదువుతున్న రియాన్ అర్జునునికి చదువు నిమిత్తం ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం పదివేల రూపాయలను ఆర్థిక చేయుత అందించారు. ఈ సందర్భం గా కోగంటి సత్యం మాట్లాడుతూ...సమాజంలో ఎంతో మంది యువత చదువుకోవాలని కోరిక ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు వలన చాలా మంది చదువుకు దూరమవు తున్నారన్నారు. ఆర్థికంగా వున్నా కొందరు తన సంపదలో కొంత భాగాన్ని పేద పిల్లలు చదువుకునేటందుకు సహకా రం అందించాలన్నారు.ఈ సందర్భంగానే రియాన్ అర్జును తల్లిదండ్రులు కోగంటి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

## పొల్లూరులో ధ్వజస్తంభం జీర్ణోద్ధరణ

--ముఖ్య అతిథిగా చెన్నకామేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.
--వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమం నిర్వహణ.
---అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ.

**మోతిగూడెం ప్రజాజ్యోతి ఏప్రిల్ 11 :**దపొల్లూరు గ్రామం లోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభం జీర్ణోద్ధరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పాత ధ్వజస్తంభాన్ని శాస్త్రోక్తంగా తొలగిస్తూ, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తుల సందడి నెలకొంది.ఈ కార్యక్రమాన్ని దేవస్థాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మగారి ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. ధ్వజస్తంభం జీర్ణోద్ధరణకు సంబంధించిన అన్ని కర్మకాండలు సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ జెన్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ చెన్నకామేశ్వరరావు దంపతులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా ముఖ్య పూజలు నిర్వహించగా, కార్యక్రమానికి



ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాత ధ్వజస్తంభాన్ని తొలగించిన అనంతరం, కొత్త ధ్వజస్తంభాన్ని రెండు నెలల్లో నిర్మించను న్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు...!!

**జి .కొండూరు :( ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించాడు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరావు మాట్లాడుతూనే రాజకీయంగా బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందంటే మహానుభావుడు జ్యోతిరావు పూలే కారణమన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు మాజీ మండల పార్టీ



అధ్యక్షులు,కార్యదర్శులు పజ్జురు రవి (వెంకయ్య ),లంక రామకృష్ణ బీసీ సెల్ నాయకులు పటా పంచుల నరసింహారావు తదితరులు జ్యోతిరావు పూలే చేసిన త్యాగాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్,సహకార సొసైటీ చైర్మన్ పజ్జురు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో జ్యోతిరావు పూలే 199 వా జయంతి వేడుకలు

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా అన్నవరం రావిచెట్టు సెంటర్ వద్ద జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడిన వ్యక్తి. ప్రతి వ్యక్తి చదువుకోవాలి విద్యావంతులుగా ఎదగాలి సమాజంలో గుర్తింపు రావాలంటే ప్రతి వ్యక్తి విద్యావంతులై ఉండాలని పూలే గారి భార్య ఇద్దరు ఎంతో కృషి చేయడం వల్ల ఈరోజు మన అనుభవిస్తున్నటువంటి స్వేచ్ఛ కానివ్వండి వారి బిక్ష అంటూ వక్తలు కొనియాడారు. పేద, బడుగు బలహీన వర్గాల హక్కులు కోసం పోరాడిన ధీరుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల గుర్తు చేసుకోవడం ఎంతో సంతోషమని మహనీయుల అడుగుజాడల్లో ప్రతి యువత నడుచుకోవాలని యువతకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా చాలామంది పాల్గొనవే కాకుండా ఆ మహనీయుడికి పూలదండలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దారా వెంకటరమణ శెట్టి బత్తుల కుమార్ రాజా బొమ్మిడి



సత్తిబాబు సరమర్ల మధు బత్తుల రవికుమార్ రాయి శ్రీనివాస్ మడ్డు వీరబాబు వీర్ల శ్రీను సింగంపల్లి రాము పీతలు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## పూలే ఆశయాలకు అంకిత భావం అవసరం: మేధా శ్రీనివాసరావు



**బాపట్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా బాపట్లలో సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా మేధా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పూలే చూపిన సమానత్వం, విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. బి.ఆర్. అంబేద్కర్ పూలేను గురువుగా భావించడం ఆయన గొప్పతనాన్ని చాటుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్విట్జర్లాండ్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈఓ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 11.**పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామిని స్విట్జర్లాండ్ లోని సాఫ్ట్ వేర్ సంస్థ సీఈఓ బి సత్యనారాయణ రాజు శనివారం దర్శించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం పలికి తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ పార్లమెంటు ఇంచార్జ్ రావూరి సుధ, నాళం బాబీ,గాదె సుబ్బారావు, చేగొండి దుర్గాప్రసాద్, నితిన్ కోటారి,పడవల ఉమా శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, సూపర్టెండెంట్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## మే 31 కి ఓపెన్ ఇసుక ర్యాంపులు మూసివేత

**జిల్లావ్యాప్తంగా 10 లక్షల టన్నులమేర ఇసుక నిల్వలు ఏర్పాటు చేసేలా చర్యలు మైన్స్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి**



**తాళ్లపూడి, ఏప్రియల్ 11, ప్రజాజ్యోతి న్యూస్** వర్షాకాలంలో నిర్మాణ రంగానికి ఇసుక కొరత లేకుండా ఓపెన్ రీచ్ మరియు బోట్స్మెన్ సొసైటీలకు సంబంధించిన వారు ఇసుక నిల్వలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ర్యాంపు నిర్వాహకులకు మైనింగ్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు.ఈ నేపథ్యంలోనే కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం లో ఉన్న పలు ర్యాంపులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపుల ద్వారా 10 లక్షల టన్నులు ఇసుక నిల్వలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్జీటీ ఆదేశాల మేరకు మే నెలాఖరుకు ఓపెన్ రీచ్ లను మూసి వేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జూన్ నెల నుండి గోదావరి హెచ్చుతగ్గులను బట్టి బోట్ మెన్ సొసైటీలు ర్యాంపులు పనిచేస్తాయని అన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు మరియు అక్రమ రవాణాకు తావు లేదని ర్యాంపు నిర్వాహకులకు తెలియజేయడం జరిగిందని అన్నారు మైనింగ్ ఏడి వెంట మైన్స్ సర్వేయర్ శ్రీనివాస్ ఉన్నారు

## మాతా శిశు సంరక్షణే ఐసిడిఎస్ ధ్యేయం... సూపర్వైజర్ సుశీల..

**పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ సుశీల.......**




**చాగలమర్రి , ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** మాతా శిశు సంరక్షణే ఐసిడిఎస్ ధ్యేయమని చాగలమర్రి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శనివారం ఆమె గుంత పాలెం వీధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలకు , కిశోర బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. రంగురంగుల ఆహార పదార్థాల ప్రభావం చిన్నపిల్లలపై పడుతుందన్నారు. కుర్ కురీలు, రకరకాలైన స్పైసీ ఆహార పదార్థాలు, ఐస్ క్రీమ్ లు పిల్లలకు తినిపించకుండా ఇంటిలో చేసిన వంట, ఆహారంతో పిల్లలకు అలవాటు చేయాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలు, పౌష్టికాహార లోపంతో బిడ్డలను ప్రసవిస్తే అటువంటి పిల్లలు బలహీనులై ఆహార లోపంతో ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉందన్నారు. జన్మనిచ్చిన తల్లికి కూడా ఇబ్బందికరంగా లేకుండా సరియైన విధంగా పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. చిరుధాన్యాలు, పండ్లు, పల్లీలు, పప్పులు శనగలు తదితర వాటిని స్నాక్స్ గా పిల్లలకు ఇవ్వాలన్నారు. ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, తినడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ , పెద్ద బికారి (కాంట్రాక్టర్) అంగన్వాడి టీచర్లు చంద్రకళ, రాధా, రజిని, అంగన్వాడి సహాయకురాలు రహిమూన్ అంగన్వాడి లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం ప్రభుత్వా సుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత...!!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ శనివారం మైలవరం ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేయడంతో ఆసుపత్రి సిబ్బంది షాక్ కు గురి అయ్యారు. ఆసుపత్రిలోకి వెళ్ళిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రోగులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై తీశారు. ఆసుపత్రిలో సంతృప్తికరంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు రోగులు తెలిపారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత సర్జికల్ వార్డును, జనరల్ వార్డును, ప్రసూతి వార్డును పరిశీలించారు. తొలుత ఆసుపత్రి రిజిస్టర్లను పరిశీలించి సిబ్బంది అందరూ హాజరయ్యారో లేదో విచారించారు. ఓ ఇద్దరు వైద్య సిబ్బంది ఆసుపత్రి సూపరింటెండెంట్ అనుమతితో బయటికి వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సమావేశం అయ్యారు. వైద్యసేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేయడంతో వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. వైద్యో నారాయణో హరి అన్నారని, రోగుల ప్రాణాలు రక్షిస్తున్న వైద్యులు అందిస్తున్న సేవ దేశ సేవతో సమానం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేదలు వస్తుంటారని వారికి ఇక్కడ అంకిత భావంతో సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించారు. ఆసుపత్రిలో ఇటీవల జనరేటర్ సౌకర్యం కల్పించారని, ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ప్రతిపాదనలు పంపి, ఓటి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో సాధారణ అవసరాలు గుర్తించి, ఇతరత్రా ఏర్పాట్లను దాతలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేయిస్తామన్నారు.

# మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం

**జమ్మలమడుగు దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక**

**జమ్మలమడుగు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్** బహుజన బంధువుడు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం వేసిన సామాజిక విప్లవ యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను నేడు 11.04.2026న "దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక" ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీవో కార్యాలయం ఎదురుగా గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కె. దేవదానం మాట్లాడుతూ అణగారిన వర్గాలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ విద్య ద్వారా అట్టడుగు వర్గాల అసమానతల నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన సామాజిక పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దళిత నాయకులు పాలాజీ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గ నిర్దేశం చేస్తాయని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ దొడ్డి సింగరయ్య మాట్లాడుతూ పూలే తన జీవితాన్ని అగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేశారని చెప్పారు. బిసి సంఘం నాయకులు బడిగింజల చంద్రమౌళి మాట్లాడుతూ శూద్రులు, అతిశద్రులు ఎదుర్కొంటున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేశారని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు జి. గురుకుమార్ మాట్లాడుతూ ఆయన దృష్టిలో విద్య అనేది కేవలం చదువు కాదని అది స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవం పొందే సాధనమని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వై. చిన్నయ్య, దళిత నాయకులు బిర్రు సంతోష్, పుట్టా రవి, మంత్రి శీను, మంచాల ఓబులేసు, విజయ భాస్కర్ మేసా గోపాల్, గంధం బాబు, రామ్ కుల్లాయ్, మాల మహానాడు నాయకులు అవిశ శ్రీనివాసులు, పట్నం ఆల్ఫ్రెడ్, దళిత హక్కుల పోరాట సమితి



నాయకులు మిడుతూరు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు హరికృష్ణ, రాజు, ఓబులేసు, నాగరాజు, రాము బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు మోడల్ నల్లప్ప, శివయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం బిబి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు.



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి . బోర శివారెడ్డి .** జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఎండిఓ ఆఫీస్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాల వంటి అన్యాయాలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేసిన మహానీయుడని, ముఖ్యంగా మహిళల విద్య కోసం, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆయన చేసిన కృషి చిరస్మరణీయ మన్నారు. విద్య సమాజ మార్పుకు ప్రధాన మార్గమని భావించిన పూలే బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, తన జీవిత సహచరిని సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం ద్వారా భారతదేశంలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించాలన్నారు. సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి సమాజంలో సమానత్వం, సత్యం, న్యాయం కోసం కృషి చేసారన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల వివక్షతను తీవ్రంగా నిరసించడమే కాకుండా ప్రతి మనిషి సమానమేననే భావనను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తారన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని, బాల్య వివాహాలను వ్యతిరేకించడం తోపాటు వింత వింతంతు పునర్వి వాహాని ప్రోత్సహించేందుకు కృషి చేశారని తెలిపారు. మహిళలకు సమాజంలో గౌరవం, స్వేచ్ఛ, సమాన హక్కులు ఉండాలని నిన దించారని పేర్కొన్నారు. పెద్దలు, అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన సేవా తత్పరుడన్నారు . సామాజిక సంస్కర్తగా, విద్యా వేతగా , మానవ తావాదిగా ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శమని , నేటి పాలకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న అసమానతలు, కుల వివక్షత, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందేలా కృషి చేయడం, మహిళ సాధికారతకు పాటుపడతం కోసం నేటి యువత, సామాజిక చైతన్యం కలిగిన ఉపాధ్యాయ లోకం ఉద్యమించాలని వారు అన్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే పూలేకు మనం అల్పించే ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మామిడాల సూరిబాబు జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

-- కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ తో పాటు, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని కలెక్టర్ తెలిపారు. బాలల విద్య, మహిళల హక్కుల పరిరక్షణలో ఆయన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు 33 శాతం రిజర్వేషన్ అవసరమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ దిశగా కృషి చేస్తున్నారని వివరించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి విద్యను అందించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిపై ఉందని సూచించారు.శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ, జ్యోతిబాపూలే అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు దేశాభివృద్ధికి పునాది వేశాయని చెప్పారు. మహిళలు విద్యావంతులైతేనే కుటుంబం, సమాజం బలోపేతం అవుతుందని ఆయన నమ్మకం నేటికీ ప్రాసంగికమని అభిప్రాయపడ్డారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే విధానాలు వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని తెలిపారు.బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, జ్యోతిబాపూలే సిద్ధాంతాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్య ప్రోత్సాహంలో ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిందన్నారు. తన భార్యకు విద్యను అందించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిని సమాజానికి అందించిన మహనీయుడని కొనియాడారు. సమాజ హితాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆ దంపతులు చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, బీసీ నాయకులు చారువాక తదితరులు పాల్గొన్నారు.

## బావిలో బయటపడ్డ అపురూప సర్ప విగ్రహాలు.!



**హోళగుంద ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి న్యూస్** – చరిత్ర గర్భంలో దాగి ఉన్న అద్భుతాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో చారిత్రక ఈరన్న బావి వద్ద జరుగుతున్న పూడికతీత పనులు ఇప్పుడు ఆధ్యాత్మిక వేడుకను తలపిస్తున్నాయి. గత 45 రోజులుగా ఇక్కడ నిరంతరాయంగా తవ్వకాలు సాగుతుండగా శనివారం నాడు తవ్వకాల్లో మరో రెండు అపురూపమైన సర్ప విగ్రహాలు లభ్యమవ్వడం విశేషం.గ్రామస్తుల సంకల్పంతో గత 45 రోజులుగా బావిలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. తాజాగా బయటపడ్డ రెండు సర్ప విగ్రహాలు అత్యంత కళాత్మకంగా, ప్రాచీన వైభవాన్ని చాటిచెబుతున్నాయి. విగ్రహాలు లభ్యమయ్యాయన్న వార్త తెలియగానే గజ్జహల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి ఈ విగ్రహాలకు గ్రామస్తులు, భక్తులు బావి వద్దే ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.విగ్రహాల లభ్యతతో గజ్జహల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చారిత్రక ఈరన్న బావి పునరుద్ధరణ ద్వారా గ్రామ పూర్వ వైభవం తిరిగి వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని భక్తులు నమ్ముతున్నారు.

## వేపరాల గ్రామంలో యువతి ఆత్మహత్య



**ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం వేపరాల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. శనివారం (11-04-2026) మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో కొత్తకొట్టాల వీధిలో నివాసముంటున్న ఉమ్మడిశెట్టి జయవాణి (26) తన ఇంటి వద్ద ఉన్న పాత బాత్రూమ్‌లో సీలింగ్ పైపుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొంతసేపటి తరువాత కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను క్యాంప్ బెల్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. సమాచారం మేరకు, తన వయసు వారంతా వివాహం చేసుకుని సంతోషంగా జీవించడం, అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో ఆమె కొంతకాలంగా మానసిక ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన రోజున సోదరితో జరిగిన చిన్నపాటి గొడవ అనంతరం ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి తండ్రి ఉమ్మడిశెట్టి జయరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు సాయంత్రం 03:30 గంటలకు కేసు నమోదు చేసినట్లు, మైలవరం ఎస్ఐ డాక్టర్ సి శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేలేరుపాడు పోలీస్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**వేలేరుపాడు :11 ఏప్రిల్ వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై పి,నవీన్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో నీరు చాలా అవసరమని, మండల ప్రజలకు, బాట సారులకు ఉపయోగకరంగా ఉంటుందన్న సదుద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక యువత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి!ప్రాణాలు కాపాడుకోండి

సి. ఐ. గోపాలకృష్ణ



**చింతూరు ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ద్విచక్ర వాహనదారులకు, ఇతరులకు చింతూరు సి ఐ గోపాలకృష్ణ అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే సాధ్యమైనంత ఎక్కువ శాతం హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేనిదే డ్రైవింగ్ చేయరాదని అలా చేయటం నేరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరిస్తే 90 శాతం మరణాలు సంభవించకుండా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, హెల్మెట్ లేని వారికి సుమారు 20 మందికి కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. వాహనదారులలో తేవడానికి తాము ఈ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు తమ వద్దకు వస్తే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడానికి సహాయపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ తోపాటు, ఎస్సై సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుండి జారి పడి వ్యక్తి మృతి



**చింతూరు ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా చింతూరు మండలం మదుగూరు గ్రామం కి చెందిన మోటు జోగయ్య ( 61) తాటి కల్లు తీసేందుకు శుక్రవారం రాత్రి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి క్రింద పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించే సరికి సంఘటన స్థలంలో మృతి చెంది ఉన్నట్టు చింతూరు ఎస్ ఐ సంతోష్ తెలిపారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వెల్లడించారు.

## అంటరానితనం నిర్మూలన చేసిన మహనీయుడు పూలే

-మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):–** సమాజంలో అంటరానితనం నిర్మూలనకు, మహిళల విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం పేర్కొన్నాడు. అనంతరం చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ బీసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లా లో ఒక మాలి పూలు అమ్మే కుటుంబంలో జన్మించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త అని కొనియాడారు. మహిళల విద్య కోసం తన భార్యను ఉపాధ్యాయులుగా మార్చిన గొప్ప మహనీయుడు పూలే అని తెలిపారు. కుల వివక్ష అంటరానితనం, స్త్రీల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి 1848 లో బాలికల కోసం మొదటి పాఠశాలను తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి స్థాపించిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు దేవుడు, సురేష్, వెంకటసుబ్బయ్య , ప్రతాప్ , కృష్ణ, గౌండాసుబ్బయ్య , సుబ్బరాయుడు, జోలాపురం తిరుపాల్, కుమ్మరిమహేష్ , మద్దయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాటసాని అభిమానులు పాల్గొన్నారు.

## నవ వధువులకు పెళ్లి కానుక పంపిణీ

-బిసి రాజారెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):–** కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నవ వధువులకు పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి శనివారం తెలిపారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో పట్టణంలోని తెలుగు పేటకు చెందిన జక్కు చిన్న సురేష్, కీ.శే. రమాదేవి దంపతుల కుమార్తె చంద్రిక, పవన్ కళ్యాణ్ ల వివాహం సందర్భంగా వారికి పెళ్లి కానుక అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ 2022 లో ప్రారంభమైన పెళ్లి కానుక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 2025 – 2026 సంవత్సరంలో కాలంలో 262 మందికి పెళ్లి కానుకలు అందజేసినట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరికీ పెళ్లి కానుకను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు ఉచితంగా పెళ్లి కానుక అందజేయడం జరుగుతుందన్నారు. పెళ్లి కానుకలో రూ.2 వేలు విలువ చేసే పెండ్లి కుమార్తెకు చీర, పెళ్లి కుమారుడికి ప్రముఖ షియారామ్ కంపెనీ సర్ట్, పాయింటు ఉంటాయన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లి కానుక అందజేస్తున్నట్లు తెలిపారు. వధువు తరపున పెళ్లి కార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్ళికానుకను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల , సంజామల, కొలిమిగుండ్ల , అవుకు మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజా రెడ్డి కోరారు.

## స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

ఇంటింటి చెత్త సేకరణకు 20 వాహనాల ప్రారంభం



**కర్నూలు సిటీ, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):–** స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత ఇస్తూ నగరంలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఎన్ఆర్ పేటలోని నగరపాలక కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలి విడతలో 20 వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి శానిటేషన్ మైక్రో పాకెట్ పరిధిలో సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. రహదారులు, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు...



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి .బోర శివారెడ్డి.** పిఠాపురం టిడిపి పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆదేశాల మేరకు టిడిపి పార్టీ కార్యాలయంలో. జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి పార్టీ అధ్యక్షులు బీసీ నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలేసమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు పూలే ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన చూపించిన మార్గంలో నడవాలని సంకల్పించుకున్నారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను, శాంతియుతంగా, సామాజిక బాధ్యతతో నిర్వహించేందుకు పిఠాపురం సీఐ. శ్రీనివాస్ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు...



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు మండలం పరిధిలో కొడవలి, చెందుర్తి, వన్నెపూడి గ్రామాల అంబేద్కర్ విగ్రహాలను సందర్శించి, రాబోయే అంబేద్కర్ జయంతి ను ప్రశాంతంగా జరుపుకోవాలని. సీఐ. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలకు బైక్ ర్యాలీలు సభలు, ప్రశాంతంగా నిర్వహించాలని ప్రజలకు తెలియజేశారు. బైక్ ర్యాలీలు తో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, గొడవలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు.అలాగే అంబేద్కర్ జయంతి నేపథ్యంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ విభాగం నిరంతరం పర్యవేస్తుందని సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. గొడవలు జరగకుండా ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగం విలువలను గౌరవిస్తూ న్యాయంబి స్వేచ్ఛబి సమానత్వ సోదర భావంతో విలువలతో వేడుకలను జరుపుకోవాలని సీఐ. శ్రీనివాస్ తెలిపారు. గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ, సీఐ . శ్రీనివాస్ అంబేద్కర్ జయంతి వేడుక పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సీఐ. శ్రీనివాస్, గొల్ల ప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ, అమ్మిరాజు, గొల్లప్రోలు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక జ్యోతిరావు పూలే

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్.**

**-199 వ జయంతి సందర్భంగా పూలేకు యుటిఎఫ్ ఘన నివాళి.**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక మహాత్మ జ్యోతిరావు పూలే అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం యుటిఎఫ్ ఆధ్వర్యంలో బద్వేల్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాల వంటి అన్యాయాలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేసిన మహనీయుడని, ముఖ్యంగా మహిళల విద్య కోసం, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యే సమాజ మార్పుకు ప్రధాన మార్గమని భావించిన పూలే బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, తన జీవిత సహచరిణి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం ద్వారా భారతదేశంలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారన్నారు. సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి సమాజంలో సమానత్వం, సత్యం, న్యాయం కోసం కృషి చేశాడన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల వివక్షతను తీవ్రంగా నిరసించడమే కాకుండా ప్రతి మనిషి సమానమేననే భావనను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేశాడన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని, బాల్య వివాహాలను వ్యతిరేకించడంతోపాటు, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేశారని తెలిపారు. మహిళలకు సమాజంలో గౌరవం, స్వేచ్ఛ, సమాన హక్కులు ఉండాలని నినదించారని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన సేవాతత్పరుడన్నారు. సామాజిక సంస్కర్తగా, విద్యావేత్తగా, మానవతావాదిగా ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శమని, నేటి పాలకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న అసమానతలు, కుల వివక్షత, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడం, మహిళా సాధికారతకు పాటుపడటం కోసం నేటి యువత, సామాజిక చైతన్యం కలిగిన ఉపాధ్యాయ లోకం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే పూలేకు మనం అర్పించే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేల్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, సహాధ్యక్షులు వై.రామయ్య, కార్యదర్శి సి.హెచ్.సాగర్, గోపవరం మండలం ప్రధాన కార్యదర్శి ఎం.రామ చంద్రయ్య, ట్రెజరర్ బి.ఓబన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.కొండయ్య, ఎస్.ప్రసాద్, ఎన్.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేడంగిలో ఈ నెల 26నుండి గోగులమ్మ అమ్మవారి జాతర.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 11.** పోడూరు మండలం వేడంగి గ్రామంలో ఈ నెల 26 నుండి 29 వరకూ నాలుగు రోజులు పాటు గ్రామ దేవత గోగులమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొలిశెట్టి విశ్వేశ్వర రావు కోట రామారావులు తెలిపారు. జాతర జరుపటానికి ఈ నెల, 12న గోగులమ్మ అమ్మవారిని గ్రామ శివారులోని ప్రధాన ఆలయం నుండి గ్రామం నడివీధిలో ఏర్పాటు చేసిన పూరి గుడికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మహిళలు వెళ్లి బజంత్రీలతో తీసుకుని వస్తారు. పూరి గుడి వద్ద 15 రోజులపాటు నిత్య దూప దీప నైవేద్యాలతో పూజిస్తారు.అనంతరం ఈనెల 26న అమ్మవారికి కాలువ వద్ద గ్రామ సేవ, 27న గ్రామంలో గ్రామ సేవ జరుగుతుంది, 28న ఉదయం నైవేద్యాలు రాత్రి గరగల నృత్య ప్రదర్శన వివిధ కళా రూపాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద కళారూపాలతో తెల్లవారుజాము వరకు జాతర జరుగుతుంది. 29న సాయంకాలం అమ్మవారికి పూరి గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించిన అనంతరం అమ్మవారిని ప్రధాన ఆలయానికి ఘనంగా సాగనంపుతారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అమ్మవారి దర్శన కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున తీర్థం జరుగుతుంది. జాతర సందర్భంగా అమ్మవారి జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కమిటీ సభ్యులు తెలిపారు.

## గుత్తిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం 100 మందికి టీకాలు..



**ప్రజాజ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుత్తిలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి, గుత్తి ఫోర్ట్ మరియు గౌతమపురి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మాతృశ్రీ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో హెచ్‌పీవీ సర్వికల్ క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 100 మందికి టీకాలు వేశారు.9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు 2 డోసులు, 15 నుంచి 25 సంవత్సరాల వారికి 3 డోసులు ఇవ్వనున్నట్లు వైద్యులు తెలిపారు. సిరం కంపెనీ, లయన్స్ క్లబ్ సభ్యులు మరియు హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 316జె గవర్నర్ పీఎంజేఫ్ లయన్ ఇల్లూరి గోపాలకృష్ణ, పీఎంజేఫ్ లయన్ డా. ఎం. విరూపాక్ష రెడ్డి (విడిజి1), లయన్ ఆర్.వి. రావు (విడిజి2), లయన్ ఖాజా హుస్సేన్ (గుంతకల్ క్లబ్ ప్రెసిడెంట్), మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డాక్టర్ ఎల్లప్ప, గైనకాలజిస్ట్ లక్ష్మీ ప్రసన్న మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## రేపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజలకు చేరువవుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్**



**బాపట్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఈసారి రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించనున్నారు.ఏప్రిల్ 13 (సోమవారం) నాడు జరగనున్న ఈ కార్యక్రమంలో రేపల్లె మరియు పరిసర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా ఎస్పీ గారికి తెలియజేసే అవకాశం కల్పించబడింది. ప్రజలు కార్యాలయానికి రావాల్సిన ఇబ్బందులను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను స్వయంగా ఎస్పీ కి తెలియజేయాలని పత్రికా ప్రకటనలో కోరారు. కార్యక్రమం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లోనే జరుగుతుందని గమనించాలని సూచించారు.

## విద్యతో పాటు క్రీడలు సంస్కృతికానికి ప్రాధాన్యం అవసరం: ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సమగ్రాభి వృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ హర్షిణి స్కూల్‌లో నిర్వహించిన 19వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉండాలని సూచించారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు విద్యార్థులకు బహుముఖ ప్రతిభ అవసరమని, అందుకు తగిన శిక్షణను పాఠశాలలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.శ్రీ హర్షిణి స్కూల్ యాజమాన్యం గత 19 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి గుర్తింపు సంపాదించిందని ఆయన కొనియాడారు. తక్కువ ఫీజులతో మెరుగైన విద్య అందించడం ద్వారా తల్లిదండ్రుల విశ్వాసాన్ని గెలుచుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోరంట్ల రవికుమార్, డైరెక్టర్ హర్షిత్, ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే 200వ వేడుకల సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఎంజీఆర్.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** సామాజిక విప్లవానికి పునాది వేసిన మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నంలో ఘనంగా జ్యోతిభా పూలే 200వ జయంతి వేడుకలు సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్ సమాజ సమానత్వానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు పూలే పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి సందర్భంగా స్థానిక కోర్టు కూడలి వద్ద ఉన్న వారి విగ్రహానికి శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిభా పూలే భారతదేశంలో సామాజిక మార్పుకు, సమానత్వానికి బాటలు వేసిన గొప్ప సంస్కర్త అని అన్నారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా ఆయనను గుర్తించారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని పూలే చాటిచెప్పారని తెలిపారు. రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో కూడా పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు




**బాపట్ల ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ వద్ద ఉన్న వారి విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తో కలిసి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహాత్మా పూలే సామాజిక సంస్కరణలు, విద్యా ప్రోత్సాహం, సమానత్వం కోసం చేసిన కృషి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొని పూలే కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన మార్గం సమాజ నిర్మాణానికి దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** బడుగు,



బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాప డానికి కృషి చేసిన మహానుభావుడు, సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు బద్వేలు టౌన్ సిద్ధవటం రోడ్డులోని పూలే గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా పూలే గారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమాన హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని నెలకొల్పడంలో ఆయన చేసిన సేవలు అపారమని తెలిపారు. అలాగే, తన సహచరిణి సావిత్రీబాయి పూలే గారి తో కలిసి 1848లో బాలికల కోసం దేశంలోనే తొలి పాఠశాలను స్థాపించి మహిళా సాధికారతకు బాటలు వేసారని కొనియాడారు. మహాత్మా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, ఓబుల రెడ్డి రమణ రెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ టిడిపి మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య, బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి, బిజీవేముల రమణారెడ్డి, బోవిళ్ళ నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి , చిన్నప్ప రెడ్డి, పఠాన్ మౌలాలి, రసూల్ పాటూరు నరసింహ రెడ్డి, సిమెంట్ షరీఫ్, భాస్కర్ నాయుడు నరసింహ రెడ్డి, గంగిపోగు నరసింహులు, ఉపత్తి సుబ్బారెడ్డి, గురుప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసులు, కోటపాటి పెంచలయ్య, అందురు వెంకట సుబ్బా రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలు వండి డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ పిలుపు



**ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి )** ఈ నెల 14 న జరుగు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు తేది:14-4-2026 న మంగళవారం ఉదయం 11:00 గంటలకు ఎమ్మిగనూరు మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో (ఎంపీపీ హాల్ దగ్గర) రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కోర్ కమిటి సభ్యులు కదిరికోట ఆదెన్న, జి. ఆనంద్ చైతన్య మాదిగ లు తెలిపారు. వారు శనివారం మండల కేంద్రమైన నందవరం లో పాత్రికేయులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తల సేమియా చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని విన్నవించారు. ఈ కార్యక్రమం దేవెబెట్ట హనుమంతు పర్యవేక్షణలో జరుగుతోందన్నారు. ఆసక్తి గలవారు ఈ సెల్ నెంబర్ కు (దేవెబెట్ట హనుమంతు: 9701010198) సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు ముగతి నరసన్న, కనకవీడు రాజు, హాలహర్వి దుబ్బన్న, బూదూరు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**





**హోళగుంద, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి న్యూస్ –** సమాజంలో అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ నందు శనివారం సామాజిక విప్లవకారుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, కో కన్వీనర్ జాకీర్, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, వక్త శీను తదితరులు మాట్లాడుతూ ...సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కార్యదర్శి మురళి, డి ఎస్ బాషా, సింగిల్ విండో డైరెక్టర్ దుర్గయ్య వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఈరప్ప హనుమప్ప, బాగోడి రాము, బూత్ ఇంచార్జ్ లు వలి బాషా తాహెర్, వైకుంఠం యువసేన గిరి, జనసేన కన్వీనర్ అశోక్ చాగప్ప, చిదానంద, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## వృద్ధాప్యంలోనూ పవర్ 'లిఫ్టింగ్'.. శంకర్‌రావు కృషి అమోఘం

**73 ఏళ్ల వయస్సులో జాతీయ స్వర్ణం సాధించడం గర్వకారణం**

**రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రశంసలు**



**ఎటపాక, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** వయస్సు కేవలం అంకె మాత్రమేనని, పట్టుదల ఉంటే ఏ వయస్సులోనైనా అద్భుతాలు సృష్టించవచ్చని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డి.వి.శంకర్‌రావు నిరూపించారని తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కొనియా డారు. శనివారం భద్రాచలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన శంకర్‌రావును మంత్రి ఘనంగా సత్కరించారు.

**బైపాస్ సర్జరీని లెక్కచేయని సంకల్పం:**

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. శంకర్‌రావు పట్టుదలను ప్రత్యేకంగా ప్రశంసించారు. 73 ఏళ్ల వయస్సులో, గుండెకు బైపాస్ శస్త్రచికిత్స జరిగినప్పటికీ, వెనకడుగు వేయకుండా కఠినమైన పవర్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయ స్థాయిలో బంగారు పతకం కైవసం చేసుకోవడం అసాధారణ విషయమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై కూడా శంకర్‌రావు రాణించి, దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మంత్రి శంకర్‌రావుకు దుశ్శాలువ కప్పి, మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జి.వి. రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుడి విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్‌ను, అసోసియేషన్ సభ్యులను కూడా మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

## గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి ఏప్రిల్ 11** మెలియాపుట్టి గ్రామ పరిధిలో పరిశుభ్రత పనులు మరియు చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల మేజర్ పంచాయతీలకు డాక్టర్లను కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రామంలో చెత్త సేకరణ పై దృష్టి సారించారు స్థానిక ప్రత్యేక అధికారి ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా గ్రామంలో చెత్త బాక్సులు మరియు పిచ్చలివిడగా పేరుకుపోయిన చెత్తను గుర్తించారు. వెంటనే స్పందించి డాక్టర్ల సహాయంతో చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గణేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



**పిడి ఆదిశేష రెడ్డి , ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 11** మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఆ శాఖ పిడి ఆదిశేషారెడ్డి పరిశీలించారు. మండలంలోని రాచనాయపల్లి. గుర్రంపాడు పంచాయతీలో జరుగుతున్న పనులను పరిశీలించి అనంతరం అని మాట్లాడుతూ ఎక్కువగా ఉన్న సందర్భంగా ఉదయాన్నే పని పూర్తి చేసుకోవాలని అని అన్నారు. అవినీతికి తావు లేకుండా అను చేయవలసిన బాధ్యత ఉపాధి సిబ్బందిపై ఉందని అన్నారు. అనంతరం పనులు తీసుకొచ్చిన జాగ్రత్తలు అంశాలపై వారికి సూచనలు ఇచ్చారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు

## కేంద్రకార్యాలయం తాడేపల్లిలో వై.ఎస్.ఆర్.సి.పి,సమావేశం!..




**వి.ఆర్.పురం,ఏప్రిల్11 (ప్రజాజ్యోతి, ప్రతినిధి)**కేంద్రకార్యాలయంలో శనివారం నాడు వైఎస్ ఆర్సిపి కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ, ఆర్.టి.ఐ, విభాగం రాష్ట్ర అధ్యక్షులు కల్పలతరెడ్డి, అధ్యక్షతన ఆర్.టి.ఐ,రాష్ట్రడ జిల్లా కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర ఆర్.టి.ఐ, విభాగాల జిల్లా మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులకు దిశనిర్దేశం చేయడం జరిగింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆవాలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మీరంతా రానున్నరోజుల్లో వైస్సార్సీపీ అధికారంలోకి రావడానికిమీరంతా కృషిచేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించడం జరిగింది. రాష్ట్రపార్టీ పిలుపుమేరకు ఈకార్యక్రమానికి జిల్లా ఆర్టిఐ విభాగంజిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, పాల్గొనడం జరిగిందన్నారు.

## చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు జ్యోతిబా పూలే: ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య



**గుంతకల్లు ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** చదువుతోనే జీవితం లో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య అన్నారు. శనివారం స్థానిక ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్కేపి డిగ్రీ కళాశాల ఆవర ణంలో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి ఆయన పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో వర్ణ , కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని, 1827లో మహిళలను సమా నంగా చూడటం అనే ఆలోచ న కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహి ళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కోనియాడారు. సామాజి క సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశార ని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షిం చారని, సమాజం కోసం ఆయన చేసిన ఆ స్ఫూర్తి అందరూ కోనసాగించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేపి కళాశాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు మరియు డాక్టర్ ఆర్. నాగరాజు, డాక్టర్ హెచ్. మర్రి స్వామి, కే. రాజ శేఖర్, బి.శివ ప్రసాద్, ఇతర అధ్యాపక బృందం మరియు లాయర్ తిమ్మప్ప పాల్గొన్నారు.

# నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్‌గా కొట్టె మల్లికార్జున ప్రమాణ స్వీకారం

## 'గ్రీన్ ఆంధ్రప్రదేశ్' ధ్యేయంగా జిల్లాను పచ్చదనంతో నింపుతాం

## అమరావతిలో నియామక పత్రం అందజేసిన జాతీయ, రాష్ట్ర బోర్డు సభ్యులు



**నంద్యాల/డోన్, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన ప్రకృతి సంరక్షణ మండలి సమావేశంలో నంద్యాల జిల్లాకు చెందిన బీజేపీ యువ నాయకులు కొట్టె మల్లికార్జున నంద్యాల జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అన్ని జిల్లాల చైర్మన్లు మరియు స్టేట్ బోర్డు సభ్యులతో నిర్వహించిన ఈ ముఖ్య సమావేశంలో మల్లికార్జున నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.
ఈ సందర్భంగా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ ఉదయానందన్ కుల శ్రేష్ట, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జమత్ రాయ్, మరియు ఏపీ చైర్మన్ అంబటి నవ కుమార్ కొట్టె మల్లికార్జునకు ప్రశంసా పత్రం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

**గ్రీన్ నంద్యాల జిల్లా కోసం కృషి:**

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ.. ఈ బాధ్యతను తన జీవితంలో ఒక ముఖ్య ఘట్టంగా అభివర్ణించారు. కృతజ్ఞతలు: తన నియామకానికి సహకరించిన బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కి, ఏపీ చైర్మన్ అంబటి నవ కుమార్ కి మరియు జాతీయ, రాష్ట్ర స్థాయి పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**యువత భాగస్వామ్యం:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ.. ముఖ్యంగా పర్యావరణం, అటవీ శాఖ, నీటి వనరులు మరియు గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో జిల్లాలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ప్రకటించారు. "గ్రీన్ మిషన్"లో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలను పెంచుతూ, పర్యావరణ పరిరక్షణలో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తానని, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధనలో నంద్యాల జిల్లాను ఆదర్శంగా నిలుపుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నేషనల్ బోర్డు సభ్యులు నాగయ్య, స్టేట్ బోర్డు సభ్యులు మరియు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి పూలే

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



**కర్నూలు సిటీ, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-** బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం నింపి వారి అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు జ్యోతిబా పూలే అని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు

ఏప్రిల్ 13వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు, ఏప్రిల్ 11 (పీపుల్స్ మోటివేషన్):-** ఈ నెల 13వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం







### విద్యతో నే సమాజ మార్పు సాధ్యం

### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

### సమాజ శ్రేయస్సు కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే

### అక్షరాస్యత పెంపు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి అవసరం

### జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు, ఏప్రిల్11 (పీపుల్స్ మోటివేషన్):-** జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం , విద్యతోనే సమాజ మార్పు సాధ్యం మని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పూలే జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం నగరంలోని జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా బిర్లా గేట్ సర్కిల్లో జ్యోతి రావు పూలే విగ్రహానికి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి, బి.సి, వివిధ సంఘ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి , అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన పూలే గారు వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే గారు నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని కోరారు . బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరుగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు.కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే గారు 1890 వరకు సమాజ హితానికి నిరంతరం కృషి చేస్తూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం గొప్ప పోరాటం సాగించారని తెలిపారు. మహిళలపై ఉన్న వివక్షను తొలగించడానికి, వారికి విద్యాబోధన అందించేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేసుకున్నప్పటికీ తన భార్య సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పించి, ఆమె ద్వారా సమాజంలోని మహిళలకు విద్య అందించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అప్పటి కాలంలో బిసి మరియు నిమ్నజాతులలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేదని, ఆ పరిస్థితిని మార్చేందుకు పూలే గారు విశేష కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్షత వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతం మాత్రమే ఉండగా, మహిళల అక్షరాస్యత 37 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 150 సంవత్సరాల క్రితం ప్రారంభమైన విద్యా ఉద్యమం ఉన్నప్పటికీ, ఇప్పటికీ సమాజంలో పూర్తిస్థాయి మార్పు రావాల్సి ఉందని సూచించారు. ప్రత్యేకంగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇంకా బాల్య వివాహాలు, అక్షరాస్యత లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, వీటిని నిర్మూలించడానికి స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా గతంలో వితంతువులకు విద్యను అందించడం ద్వారా సమాజంలో గౌరవం కల్పించాలనే పూలే గారి ఆశయాన్ని నేటి తరము కొనసాగించాలని తెలిపారు. బాల్య వయస్సులో వివాహాలు చేయకుండా, పిల్లలకు మంచి విద్య అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిని ప్రసూన మాట్లాడుతూ... ఎంపీ నాగరాజు కేటాయించిన కోటి రూపాయల నిధులతో జిల్లాలోని 20 బీసీ హాస్టల్లో మరమ్మత్తులు చేయించగలిగామని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ...జిల్లాలో బీసీలకు ఉన్న సమస్యలను నాయకులందరూ కలిసి ఒక పద్ధతి ప్రకారం పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. వారికి సరియైన విద్య అందించడం , బాల్య వివాహాలను అరికట్టడం మరియు వారి అభివృద్ధికి బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు

జ్యోతిబాపూలే వేషధారుడు అరవింద్ అందరినీ ఆకర్షించాడు.

బిసి పాఠశాల విద్యార్థినులు జ్యోతి బా పూలే పై ప్రదర్శించిన నృత్య రూపకం సభికుల ను ఆకర్శించింది. ఈ సమావేశం లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్ , జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , బి సి నాయకులు నక్కమిట్టల శ్రీనివాసులు , కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మా , డైరెక్టర్ లు కురువ కార్పొరేషన్ పర్ల శ్రీను,వాల్మీకి కార్పొరేషన్ మంజునాథ్,నాయీ కార్పొరేషన్ విజయకుమార్,నాయకులు మురళి,రెడ్డి పోగు రాజకుమార్,రామకృష్ణ, వడ్డెర సంఘం చంద్రిక, శకుంతలమ్మ , ఉల్చాల లక్ష్మీనారాయణ , ధనుంజయ ఆచార్య , బీజేపీ లక్ష్మీకాంతన్న , శాలివాహన సంఘం నాగన్న , మురళి, బాలసంజన్న, వాడాల నాగరాజు, బిసి సంఘం కన్వీనర్ నాగేష్, శాలివాహన మధు,మొదలగు సంఘాల నాయకులు సభను ఉద్దేశించి పూలే గురించి ప్రసంగించి పాల్గొన్నారు.



# హానికరమైన అవపాతాలు

మనుషులు, మొక్కలు, జలచరాలు తదితర జీవులతో పాటు నేలలు, కట్టడాలపైనా ఆమ్లవర్షాలు హానికరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ ఉద్గారాలతో వాతావరణంలోని నీటి బిందువులు కలుషితమై వర్షం, మంచు, పొగమంచు, పొడి ధూళి రూపంలో భూమిపై పడుతోంది. వాతావరణంలోని కాలుష్య కారకాలకు తోడు శిలాజ ఇంధనాల దహనంతో తలెత్తుతున్న ఈ పరిస్థితులకు ప్రభావాలు, పర్యవసానాలు, నియంత్రణ చర్యల గురించి పోటీ పరీక్షార్థులకు పరిజ్ఞానం ఉండాలి. ఆమ్ల వర్షాలు ప్రపంచవ్యాప్తంగా సృష్టించిన అనర్థాలు, పర్యావరణ వ్యవస్థలతో పాటు మనుషుల ఆరోగ్యంపై కలిగిస్తున్న దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవాలి.

నీటి ద్రావణానికి ఉండే ఆమ్లత్వం లేదా క్షారత్వాన్ని కొలవడానికి పీహెచ్ స్కేలు ఉపయోగిస్తారు. 1909లో సోరెన్‌సన్ అనే డానిష్ శాస్త్రవేత్త ఈ స్కేలును కనిపెట్టారు. ఇందులో '0' (బలమైన ఆమ్లం) నుంచి 14 (బలమైన ఆల్కలీన్) వరకు రీడింగ్ ఉంటుంది. స్కేలులో పాయింట్ 7 తటస్థతను సూచిస్తుంది.

**ఆమ్ల వర్షాలు**

అన్ని రకాల ఆమ్ల అవపాతాలను వివరించడానికి ఉపయోగించే విస్తృత పదం 'ఆమ్ల వర్షం (యాసిడ్ రెయిన్)'..వాతావరణ కాలుష్య కారకాలైన సల్ఫర్, నత్రజని ఆక్సైడ్‌లు సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆమ్లాలుగా మారినప్పుడు అవపాతం మరింత ఆమ్లంగా మారుతుంది. ఆమ్ల నిక్షేపణ, ఆమ్ల వర్షం, ఆమ్ల అవపాతం తదితరాలన్నీ వాయు కాలుష్య రూపాలే. 'యాసిడ్ రెయిన్' అనే పదాన్ని మొదటగా 1870లో రాబర్ట్ అంగస్ స్మిత్ అనే శాస్త్రవేత్త ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ నగరంలో ఉపయోగించారు. ఆమ్లవర్షం సమస్య కొత్తదేమీ కాదు. కానీ సమస్య స్వభావం పట్టణాలు, నగరాలకు విస్తరించడంతో అంతర్జాతీయ సమస్యగా మారింది. స్మిత్ కాలంలో పట్టణాలు, నగరాల్లో ఆమ్లవర్షం కురిసింది. ప్రస్తుతం వాతావరణంలోకి కాలుష్యాన్ని వెదజల్లే పొడవైన చిమ్నీలను ప్రవేశపెట్టడంతో కాలుష్య కారకాలు వేల కిలోమీటర్లు రవాణా అవుతున్నాయి.

**ఆమ్ల కాలుష్య కారకాల మూలాలు:**
వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వల్ల అవపాతం సహజంగా ఆమ్ల స్వభావంతో ఉంటుంది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ ఉత్పత్తి అవుతాయి. ఇవి అవపాతం ఆమ్ల గుణాన్ని పెంచుతాయి. సల్ఫర్ డయాక్సైడ్, నత్రజని ఆక్సైడ్‌ల ఉత్పత్తి, అగ్ని పర్వతాలు, మహాసముద్రాలు, జీవక్షయం, అడవుల్లో మంటలు మొదలైనవి ఆమ్ల కాలుష్యానికి సహజ కారణాలు. వాటితోపాటు దహన వనరులు కూడా కారకాలే.ఇటీవలి దశాబ్దాల్లో విద్యుత్తు డిమాండ్, మోటారు వాహనాల సంఖ్య పెరగడంతో ఆమ్లీకరణ కాలుష్య కారకాలు, ఉద్గారాలు విపరీతంగా పెరిగాయి. 1950 తర్వాత వచ్చిన పరిణామాలతో కాలుష్య కారక ఉద్గారాలు ఉత్తరార్ధ గోళంలో, ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికాల్లో కేంద్రీకృతమయ్యాయి. దీంతో ఆ దేశాల్లో అవపాతం ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంది. 1970, 1980లో స్కాండినేవియన్ దేశాలు చెట్లు, మంచినీటిపై ఆమ్ల ప్రభావాలను గుర్తించాయి. దానికి కారణమైన కాలుష్యాల్లో ఎక్కువ భాగం ఇతర దేశాల నుంచి రవాణా అయినవే అని గ్రహించారు. దీంతో ఆమ్ల వర్షం అంతర్జాతీయ ఆందోళనగా మారింది.

**ఆమ్ల వర్షం ప్రభావాలు**

**చేప జాతులకు ముప్పు**

ఆమ్ల వర్షం కారణంగా జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లోని అనేక నీటివనరుల పీహెచ్ విలువ ఐదు కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఆమ్ల స్థాయి అనేక చేప జాతులకు ప్రాణాంతకం. ఆమ్ల నీరు మట్టి నుంచి అల్యూమినియాన్ని విడుదల చేస్తుంది. ఇది ప్రవాహాల్లో కలిసి నీటి వనరుల్లోకి చేరుతుంది. ఆల్కలీన్ లేదా న్యూట్రల్ సరస్సుల్లో రాళ్లు, మట్టి, సెడిమెంట్లలో అల్యూమినియం సాంద్రత తక్కువగా ఉంటుంది. పీహెచ్ తగ్గినప్పుడు గతంలో కరగని అల్యూమినియం నీటి ద్రావణంలోకి వెళుతుంది. దాంతో చేపలకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది.

**భౌగోళిక పర్యావరణ వ్యవస్థపై ప్రభావం**

1) కిరణజన్య సంయోగక్రియ, పెరుగుదల రేటు తగ్గుతుంది.
2) కరవు, వ్యాధులకు సున్నితంగా మారుతుంది.
3) బీన్స్, ముల్లంగి, పాలకూర లాంటి వివిధ రకాల పంటల్లో ఎదుగుదల మందగిస్తుంది.
4) నైట్రోజన్ ఫిక్సింగ్ బ్యాక్టీరియా కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇది చివరికి నైట్రోజన్ వలయానికి ఆటంకం కలిగిస్తుంది.
5) స్ప్రూస్, పైన్ బూడిద, బిర్చ్ మొదలైన చెట్లు ఆమ్ల నిక్షేపణకు ఎక్కువగా గురవుతాయి.



**సరస్సు పర్యావరణ వ్యవస్థపై ప్రభావం**

అమెరికా, కెనడా, నార్వే తదితర దేశాల్లో వేలాది సరస్సులు ఆమ్లత్వం వల్ల నిరుపయోగంగా మారాయి. ఇందులో ఫైటోప్లాంక్టన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. పెంకులున్న నత్తలు, క్లామ్స్, ఇతర జంతువులు ఆమ్ల నీటిలో సులభంగా కరిగిపోతాయి. వీటితో పాటు చేపలూ మరణిస్తాయి. డ్రాగన్ ఫ్లై లార్వా, వాటర్ బోట్ మ్యాన్ లాంటి కొన్ని కీటకాలు ఆమ్ల సరస్సుల్లో ఆహార గొలుసు పైభాగంలో ఉన్న చేపల స్థానాన్ని భర్తీ చేస్తాయి. నీటి మొక్కలు చనిపోతాయి. సరస్సు నాచుతో నిండిపోయి, ఇతర సూక్ష్మజీవులూ నశిస్తాయి.




**నిర్మాణ సామగ్రి నష్టం**

ఆమ్ల వర్షంతో రంగులు, స్టీల్, ప్లాస్టిక్ తదితర భవన నిర్మాణ సామగ్రితో పాటు పాలరాయి, సున్నపురాయి మొదలైన వాటికి నష్టం జరుగుతుంది. వాతావరణంలో పెరిగిన ఆమ్లత వల్లే తాజ్‌మహల్ సహజ సౌందర్యం మసకబారుతోంది. దీనికి 40 కిలోమీటర్ల దూరంలో చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం.

**మానవాళికి రోగాలు**

వాతావరణ ఆమ్లత్వం దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. రాగి, కాడ్మియం, జింక్, పాదరసం తదితర భార లోహాలు ఆమ్ల వర్షం ద్వారా నేల, శిలల నుంచి విడుదలవుతాయి. ఇవి ఆహార గొలుసులోని మొక్కలు, జంతువుల ద్వారా లేదా తాగునీటి రూపంలో మనుషుల శరీరంలోకి చేరతాయి. వాహనాల్లో ఇంధనం మండినప్పుడు వాయు కాలుష్య కారకాలు ఉత్పత్తి అవుతాయి. యూఎస్, జపాన్ 1970ల్లో మోటారు వాహనాల ఉద్గారాలను నియంత్రించడానికి కఠినమైన ప్రమాణాలను ప్రవేశపెట్టాయి.వాహన ఉద్గారాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుషుల ఆరోగ్యానికి ప్రమాదకరం. వాటి ప్రభావంతో రక్తానికి ఆక్సిజన్ మోసే సామర్థ్యం క్షీణించడంతోపాటు, శ్వాస సమస్యలు ఏర్పడతాయి. ఉత్ప్రేరక కన్వర్టర్ల వాడకంతో వాహనాల ఉద్గారాలను తగ్గించవచ్చు.

**పరిష్కార మార్గాలు**

**పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణ:** అనేక పారిశ్రామిక వనరుల్లో దహన ప్రక్రియల కారణంగా సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌ల ఆమ్ల ఉద్గారాలు ఉత్పన్నమవుతాయి. వాటిని తగ్గించడానికి పలు సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. వాటిని దహనానికి ముందు, దహన సమయంలో లేదా తర్వాత ఉపయోగించవచ్చు.

**ప్రత్యామ్నాయ ఇంధనాలు:** కొన్ని ఇంధనాలు సహజంగానే ఆమ్ల ఉద్గారాల పరంగా తక్కువ కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తాయి. కాల్చే బొగ్గులో ఉన్న సల్ఫర్ పరిమాణం ఆధారంగా కాలుష్యం పెరుగుతుంది. థర్మల్ కేంద్రాల్లో తక్కువ సల్ఫర్ ఉండే శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, జల, పవన విద్యుత్తు, అలల విద్యుత్తు లాంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించుకోవడం మొదలైన చర్యలు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. డీ-సల్ఫరైజేషన్ ప్రక్రియ వినియోగం, ఇంజిన్లలో మార్పులు తదితర పద్ధతులు కూడా మేలు చేస్తాయి.

ఆమ్ల జలాల్లో హేచరీ చేపలు: ఆమ్లీకరించిన సరస్సుల్లో పర్యావరణ సమతౌల్యత నిర్వహణకు ఈ విధానాన్ని చేపడతారు. చేపల సంఖ్య మరింత క్షీణించకుండా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. భూమి క్షీణతతో భారత వ్యవసాయ ఉత్పత్తిలో 11%-26% వరకు నష్టపోతుండగా, ఆమ్ల వర్షాలు మరింత పెంచుతున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,